# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం




## యువత చేతిలో దేశ భవిత

- అవకాశాలు కల్పిస్తున్నాం.. అందిపుచ్చుకోండి
- సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలి
- 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం
- ఇక అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు
- విట్‌లో 'ఏ లాంచ్‌పాడ్ 2025-స్టార్టప్ ఎక్స్ పో'కు హాజరు
- క్యాంపస్‌లో పలు భవనాలను ప్రారంభించిన చంద్రబాబు

2

## ఏపీ ఆత్మ అమరావతి!



- రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి ఊపిరి
- ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- ఆర్థిక రాజధానిగా విశాఖ.. ఆధ్యాత్మిక నగరంగా తిరుపతి
- అభివృద్ధి నిరోధక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

5

## పునఃప్రతిష్ఠకు తరలిరండి

రాజధాని రైతులను ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
రైతులకు దక్కే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు
గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు
అంతర్జాతీయ ఎయిర్ పోర్టుతో భూముల విలువ పెరుగుతుంది
రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు
అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు

4





## బాలయ్యకు ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం

- అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

4

### బాలకృష్ణ మరింతగా ఎదగాలి: చంద్రబాబు

*అమరావతి (చైతన్య రథం): ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నిర్వహించిన పద్మ అవార్డుల వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణకు నా అభినందనలు. కళా, సేవా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న బాలయ్య మరిన్ని నూతన శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.*

### బాల మావయ్యకు పద్మభూషణ్ పురస్కారం.. ఎంతో గర్వకారణం: మంత్రి లోకేష్

5



## మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- గాజువాకలో రూ. కోటి 6 లక్షల ఆర్థిక సాయం పంపిణీ

5

### ప్రధాని సభకు జనం భారీగా తరలిరావాలి

- మంత్రి గొట్టిపాటి పిలుపు
- ఏర్పాట్లపై కూటమి నాయకులతో మంత్రి సమీక్ష
- మోదీ పర్యటన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటికి కీలక బాధ్యతలు

6

### మోదీ సభకు లక్షలాదిగా తరలిరానున్న జనం

- మంత్రి నిమ్మల రామానాయుడు

7

### మోదీ పర్యటనపై హోంమంత్రి సమీక్ష

పాల్గొన్న మంత్రులు కొల్లు, వాసంశెట్టి, జనార్దన్‌రెడ్డి

8



### పెట్టుబడులు అడ్డుకునేందుకే జగన్‌రెడ్డి కుట్రలు

- దోపిడీ ముఠా, ఫేక్ ముఠాను సూటిగా ప్రశ్నిస్తున్నా
- ఉర్సాకు 99 పైసలకే ఎకరా కట్టబెట్టామా..ఆధారముందా?
- కడుపు మంటతో విషప్రచారం చేయడం సిగ్గుచేటు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

10

### డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల నియామకం

10 జిల్లాలకు ప్రకటించిన ప్రభుత్వం

చైతన్యరథం





# యువత చేతిలో దేశ భవిత

- అవకాశాలు కల్పిస్తున్నాం.. అందిపుచ్చుకోండి
- సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలి
- 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం
- ఇక అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు
- విట్‌లో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'కు హాజరు
- క్యాంపస్‌లో పలు భవనాలను ప్రారంభించిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలన్నారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందన్నారు. విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 –స్టార్టప్ ఎక్స్ పో'కు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## విశ్వనాథన్‌తో నాది ప్రత్యేక అనుబంధం

'విట్ అధినేత విశ్వనాథన్ సాధారణ వ్యక్తిగా జీవితం ప్రారంభించి అసాధారణ వ్యక్తిగా ఎదిగిన తీరు అభినందనీయం. 20 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నారు. ఆ రోజుల్లో పార్లమెంటులో అన్నాదురైతో.. తర్వాత కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో పని చేశారు. విశ్వనాథన్ 2014లో ఎన్నికల ఫలితాలు రాకముందే నన్ను కలిశారు. గెలిచిన వెంటనే అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆ రోజు విట్‌కోసం విశ్వనాథన్ 200ఎకరాలు అడిగారు. నేను 100ఎకరాలు ఇచ్చాను. వారికి కావాల్సిన మరింత భూమి ఇచ్చే బాధ్యత నాది. అయితే... రాబో యే ఏడేళ్లలో 50 వేలమంది స్టూడెంట్స్ విట్‌లో చది వేలా అభివృద్ధి చెందాలి.విట్ అమరావతిలో 95శాతం ప్లేస్‌మెంట్స్ జరుగుతుండటం అభినందనీయం. ప్రపంచంలోని టాప్ 100యూనివర్సిటీలో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్‌వన్‌గా ఉండాలని నేను కోరుకుంటున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## అమరావతికి తిరుగులేదు

ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనులు పున:ప్రారంభమవుతాయి. నేను అందరిలా మాటలు చెప్పను. ప్రజలకు మంచి చేసి చూపిస్తాను. నాపై నమ్మకం పెట్టుకుని 29వేలమంది రైతులు,34వేల ఎక రాల భూమి రాజధానికి ఇచ్చారు. అభివృద్ధిలో భాగ స్వామ్యం అవుతామని రైతులు ముందుకురావడం అభినందనీయం. 1991లో ఆర్థికసంస్కరణలకు మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారు. వాటిని నేను అందిపుచ్చుకున్నాను. భవిష్యత్ ఐటీదే అని గ్రహించి దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాను. 14 నెలల్లో హైటెక్ సిటీ నిర్మించాం. ఇప్పుడు రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించాం. త్వరలో అమరా వతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయ బోతున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి ఫౌండేషన్ వేస్తున్నాం. ఒకప్పుడు నేను ఐటీ గురించి మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ గురించి మాట్లాడితే అది ఏం చేస్తుందంటున్నారు. ప్రతి ఇంట్లో ఎంట్రప్రెన్యూర్ తయారుకావాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎంవంటి విద్యాసంస్థలు ఇప్పటికే పనిచేస్తున్నా యి. భవిష్యత్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూని వర్సిటీలు అమరావతికి రాబోతున్నాయి.29వేల మంది రైతులు, రైతు కూలీలు అమరావతికి సహకరించారు. వారందరినీ ముందుకు తీసు కెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వారిలో కొందరిని దత్తత తీసుకోమని విట్ చాన్సలర్ జి.విశ్వనాథన్‌ను నేను కోరాను అన్నారు.

## నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకూ మనోళ్లే:

విద్యార్థులకు చదువు ముఖ్యం. చదువుతోనే విజ్ఞానం వస్తుంది. జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలంటే వినూత్నంగా ఆలోచించాలి. నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5 శాతమే అయినప్పటికీ ఐఐటీల్లో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీనుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసానుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతు న్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూ యి, అజయ్ బంగా, శాంతను నారాయణ్‌వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న 10శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో, పేదరికంలో అట్టడుగున ఉన్న 20శాతం కుటుంబాలను పైకి తీసుకురావాలి. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదు. పౌరుల ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు చిన్న పనికి కూడా ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర పడిగాపులు పడాల్సి వచ్చేది. వాట్సాప్ గవర్నెన్స్‌ను వెయ్యి సేవలకు విస్తరిస్తాం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాం

ఏటా 15 శాతం వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర 2047 సాధించాలని నిర్ణయించాం. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక తయారు చేశారు. 2047 నాటికి ప్రపంచం లోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు. మన ఐక్యతను దెబ్బతీయలేవు. రాష్ట్రస్థాయిలో ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్‌లో ఏదైనా విపత్తు వస్తే మందులు, ఆహారం డ్రోన్ల ద్వారా పంపవచ్చు అని చంద్రబాబు వివరించారు.

## విశాఖకు త్వరలో మెట్రో రైల్

అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. విశాఖకు కొత్త ఎయిర్ పోర్టు, మెట్రోతోపాటు త్వరలో గూగుల్ రాబోతున్నది. ఇప్పటికే విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంది. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీ రూ.లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతోంది. రాయలసీమలోనూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం. అనంతపురంలో లేపాక్షి మొదలు ఓర్వకల్లు వరకూ నాలెడ్జ్ హబ్‌గా తయారుచేస్తాం. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. భవిష్యత్ డ్రోన్లదే. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తాం. మోదీ నాయకత్వంలో మేకిన్ ఇండియా కార్యక్రమం కింద 130 బిలియన్ యుఎస్ డాలర్లతో హార్డ్‌వేర్ రంగం అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్‌లో 500 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన ఉత్పత్తులు తయారుచేసే స్థాయికి మన దేశం చేరుతుందని చంద్రబాబు వివరించారు.

## విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన సీఎం

అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటీ, ఏఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. ఎన్టీఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయినుంచి వచ్చినవారేనని మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలన్నారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని అన్నారు. రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుంది. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

























CBN
VIT-AP

చైతన్యరథం



# పునఃప్రతిష్ఠకు తరలిరండి

- రాజధాని రైతులను ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- రైతులకు దక్కే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు
- గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు
- అంతర్జాతీయ ఎయిర్ పోర్టుతో భూముల విలువ పెరుగుతుంది
- రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు
- అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని... రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సీఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని.... ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వాములు కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం, రైతుల సాదకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అమరావతి దేవతల రాజధాని

‘2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైసీపీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములిచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పున:ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటినుంచి సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం” అని సీఎం చంద్రబాబు కోరారు.

## ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువ

రైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సీఎం నివృత్తి చేశారు. ‘గతంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకుని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణంతోపాటు పెద్ద హొటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అవుతుంది. వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సీఎం అన్నారు. ‘కృష్ణానదిపై మరో మూడు నాలుగు వారధిలు కూడా వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టవిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించి పెద్దఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. నాకు, రైతులకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు” అని సీఎం అన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా... శాతవాహన కాలంనుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. అంతేకాకుండా రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని కోరగా... ఆ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్యకు పద్మభూషణ్ పురస్కారం ప్రదానం

## - అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ: తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, అగ్రనటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారం పొందారు. ప్రదానోత్సవ కార్యక్రమానికి బాలయ్య తెలుగుదనం ఉట్టి పడేలా పంచె కట్టుతో హాజరయ్యారు. సినీ రంగానికి బాలకృష్ణ సేవలను గుర్తించి కేంద్రం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది.

తెలుగు జాతికి, భాషకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. తన సుదీర్ఘ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలలో నటించారు. ఇప్పటికీ యువ కథానాయకులకు దీటుగా వరుస సినిమాల్లో నటిస్తూ తన క్రమశిక్షణను, కళామతల్లిపట్ల ఉన్న అంకిత భావాన్ని చాటుకుంటున్నారు. మాస్, యాక్షన్ చిత్రాలతో పాటు, పౌరాణిక, చారిత్రక, సాంఘిక.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. గతంలో కూడా అనేక ఫిలింఫేర్, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలు అందుకున్నారు. పరోపక్క క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్ గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. హిందూపూర్ నుంచి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారు.

## తెలుగుదనం ఉట్టిపడేలా..

తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో ‘పద్మ’ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు బాలకృష్ణ. ఢిల్లీలోని మాన్సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరారు.



చైతన్యరథం

# ఏపీ ఆత్మ అమరావతి!

- రాజధాని పునఃనిర్మాణ పనులతో అభివృద్ధికి ఊపిరి
- ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- ఆర్థిక రాజధానిగా విశాఖ.. ఆధ్యాత్మిక నగరంగా తిరుపతి
- అభివృద్ధి నిరోధక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్

అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.



## అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణం

'ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబాద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిది' అని చంద్రబాబు అన్నారు.

## వ్యతిరేక శక్తులపట్ల అప్రమత్తం

'రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతోపాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి.అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు చేస్తున్న మంచి పనులను గురించి కూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు' అని చంద్రబాబు అన్నారు.

## హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు..

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తా'మని చంద్రబాబు ప్రకటించారు.

## లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతామని చంద్రబాబు అన్నారు. '175 నియోజకవర్గాల్లోనూ రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి వన్ ఫ్యామిలీ... వన్ ఎంట్రప్రెన్యూర్ సాకారం దిశగా అడుగులు వేస్తాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. ఎలైన్-కో రామాయపట్నంలో, అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతున్నాయి. మిట్టల్ ప్లాంట్ పూర్తయితే రెండు స్టీల్ ప్లాంట్లు, దేశంలోనే ఎక్కువ స్టీల్ ఉత్పత్తి చేసే జిల్లాగా ఉమ్మడి విశాఖ రికార్డు సృష్టిస్తుంది. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. రాయలసీమకు బెంగళూరు, హైదరాబాద్ అనుసంధాన హైవేలు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉంటాయి. తద్వారా లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ మారుతుంది' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

---

### బాల మావయ్యకు పద్మభూషణ్ పురస్కారం..

## ఎంతో గర్వకారణం: మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): బాల మావయ్య పద్మభూషణ్ పురస్కారం అందుకోవటం ఎంతో గర్వంగా ఉందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి నా బాల మావయ్య పద్మభూషణ్ అవార్డు స్వీకరించటాన్ని స్వయంగా వీక్షించడం మరింత గర్వకారణం అన్నారు. నటుడిగా, నాయకుడిగా ఆయన అసాధారణ ప్రయాణం మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మంత్రి లోకేష్ కొనియాడారు.

## బాలకృష్ణ మరెంతో ఎత్తుకు ఎదగాలి

### - మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): నాకెంతో ఆప్తులు, సోదర సమానులు, కళామతల్లి ముద్దు బిడ్డ, హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డును అందుకోవడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దివంగత నందమూరి తారక రామారావు వారసుడిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన బాలకృష్ణ 100 కి పైగా సినిమాలలో నటించి తెలుగు సినిమా రంగంలో తనదైన ముద్ర వేశారన్నారు. తల్లి బసవతారకం స్మారకంగా స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. బాలకృష్ణ మరెన్నో విజయాలు చవిచూడాలని, మరెంతో ఎత్తుకు ఎదగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానన్నారు.



---

### తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదంపై

## సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): తిరుపతి జిల్లాలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతిచెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సీఎం ఆదేశించారు. క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

---

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- గాజువాకలో రూ. కోటి 6 లక్షల ఆర్థిక సాయం పంపిణీ



గాజువాక (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మత్స్యకారుల సేవలో పథకం కింద గాజువాక నియోజకవర్గంలోని మత్స్యకారులకు సోమవారం పల్లా ఆర్థిక సాయం అందించారు. దిబ్బపాలెం, గంగవరం, జాలరిపల్లెపాలెం గ్రామాల్లో 530 మంది మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.1 కోటి 6లక్షల ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మత్స్యకారులు సముద్రంలో వేట విరామ సమయంలో ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా నిబంధనల ప్రకారం ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ.20,000 సాయం అందిస్తోందన్నారు. రాష్ట్రం మొత్తం 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.258 కోట్ల మేర లబ్ధి చేకూరనుందన్నారు. గాజువాక నియోజకవర్గంలోనూ 530 మంది మత్స్యకార కుటుంబాలు ప్రయోజనం పొందాయని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారుల ఆర్థిక సాయం మొత్తాన్ని రెండు రెట్లు పెంచడం ద్వారా కూటమి ప్రభుత్వం మాట తప్పని ప్రభుత్వంగా నిలిచిందన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణం మెరుగుపడేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని పల్లా హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో వేట విరామ సమయంలో రూ.10,000 మాత్రమే అందించగా, నేడు దాన్ని రూ.20,000కి పెంచి మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం పెద్ద ఊరట కల్పించిందని పల్లా శ్రీనివాసరావు గుర్తు చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం గతంలో చంద్రబాబు చేపట్టిన పథకాలను గుర్తుచేస్తూ, వచ్చే రోజుల్లో మరిన్ని ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. డీజిల్‌పై లీటర్‌కు రూ.9 సబ్సిడీ, వేట సమయంలో మత్స్యకారులకు ప్రాణ భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మత్స్యకారులు అభినందనలు తెలిపారు.

# వేగంగా మచిలీపట్నం పోర్టు పనులు

- సకాలంలో పూర్తి చేస్తాం
- ప్రతి నెలా సీఎం చంద్రబాబు సమీక్ష
- గేట్ వే అమరావతిగా అభివృద్ధి చెందుతుంది
- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టీకరణ



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం వాసుల చిరకాల వాంఛ పోర్టు నిర్మాణం అని, దానిని సకాలంలో పూర్తి చేసి మచిలీపట్నం వాసులకు అంకితం చేస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర సోమవారం పోర్టును పరిశీలించారు. పోర్ట్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం పోర్టు పనులు చాలా నెమ్మదిగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పోర్టు నిర్మాణానికి ఏ విధమైన అడ్డంకులకు ఆస్కారం లేకుండా అన్ని అనుమతులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు పోర్టు నిర్మాణ పనులు 30 శాతం పూర్తయ్యాయి. నాడు తెలుగుదేశం పార్టీ చేసిన కృషితోనే నేడు ఈ పోర్టు ముందుకు సాగుతోంది. సకాలంలో పోర్టు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాం. ప్రతి నెల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పోర్టు పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలోని పోర్టులకు మచిలీపట్నం పోర్టు కేంద్ర బిందువుగా ఉంది. రాజధాని అమరావతికి అతి సమీపంలో కీలకమైన పోర్టు మచిలీపట్నం. తమిళనాడు రాజధాని చెన్నై, మహారాష్ట్ర రాజధాని ముంబాయి.. పోర్టుల మాదిరిగానే అమరావతికి చేరువలో ఉన్న పోర్టు మచిలీపట్నం. భవిష్యత్తులో రాజధాని అమరావతి చేరువగా ఉంటూ.. మచిలీపట్నం పోర్టు ఏపీ ప్రయోజనాల రీత్యా వ్యూహాత్మకంగా మారనుంది. మచిలీపట్నం పోర్టు అభివృద్ధికి భవిష్యత్తులో పుష్కలమైన అవకాశాలున్నాయి. సకాలంలో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పోర్టుకు సంబంధించి ఏదైనా సమస్యలు వస్తే, త్వరితగతిన పరిష్కరిస్తున్నాం. అతి త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

### 4 బెర్తుల పనులు పూర్తి: మంత్రి కొల్లు

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పోర్టు నిర్మాణ స్థితిగతుల్ని ప్రజలకు తెలియజేయడంతో పాటుగా, పనులు వేగవంతం చేయడం కోసం నిత్యం పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పోర్టు పనులను చిత్తశుద్ధితో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు 4 బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 43 శాతం పూర్తయ్యాయి. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు కూడా భాగస్వామిగా మారబోతోంది. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటాయి. మరోవైపు మచిలీపట్నంలో టూరిజం హబ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. సర్ఫ్యాట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

### వచ్చే మార్చికి ఫిషింగ్ హార్బర్ పూర్తి

వచ్చే మార్చికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగించామని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.(మచిలీపట్నం ఫిషింగ్ హర్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ సోమవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మారిటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422కోట్లతో నిర్మాణం చేపట్టాం. ఇప్పటికే దాదాపు 57శాతం పనులు పూర్తయ్యాయి.. కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగింది. 2026,మార్చి నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగించాం. దాదాపు రూ.3500 కోట్లతో రాష్ట్రంలో 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత మచిలీ పట్నం ప్రాంతాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దేందుకు మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టు లు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై ప్రతీ నెలా సమీక్షిస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్య లు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.వచ్చే ఏడాది మార్చి నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్ అంశా లపై అధ్యయనానికి బృందాన్ని చెన్నైకి పంపించాం. ఆ నివేదిక 45 రోజుల్లో వస్తోంది. తర్వాత సీ మౌత్ ను కూడా పూర్తి చేస్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

# ప్రధాని సభకు జనం భారీగా తరలిరావాలి

- మంత్రి గొట్టిపాటి పిలుపు
- ఏర్పాట్లపై కూటమి నాయకులతో మంత్రి సమీక్ష
- మోదీ పర్యటన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటికి కీలక బాధ్యతలు



మంగళగిరి (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీజేపీ, జనసేన నాయకులతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గం మీదగా సభకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యతను తెలుగుదేశం అధిష్టానం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో పాటు జనసేన, బీజేపీ నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతీ కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు వచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గత 5 ఏళ్ల పడిన కష్టాన్ని ప్రజలు గుర్తు చేసుకుని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి తరలి రావాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఒక్క అవకాశం అంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. దివంగత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే... జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళ్తున్న నాయకత్వ దక్షత కేవలం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. జగన్ హయాంలో స్కీముల పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు అన్నీ పోయి స్కాంలుగా మిగిలాయని ఎద్దేవా చేశారు.

## డీసీసీబీ, డీసీఎంఎస్
# చైర్మన్ల నియామకం

### 10 జిల్లాలకు ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 10 జిల్లాలకు సంబంధించిన పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల చైర్మన్లను నియమిస్తూ ఆ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

### జిల్లా సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్లు వీరే..

| | |
|---|---|
| శ్రీకాకుళం | : శివ్వల సూర్యనారాయణ (టీడీపీ) |
| విశాఖ | : కోన తాతారావు ( జనసేన) |
| విజయనగరం | : కిమిడి నాగార్జున (టీడీపీ) |
| గుంటూరు | : మాకినేని మల్లికార్జునరావు (టీడీపీ) |
| కృష్ణా | : నెట్టెం రఘురామ్ (టీడీపీ) |
| నెల్లూరు | : ధనుంజయరెడ్డి (టీడీపీ) |
| చిత్తూరు | : అమాస రాజశేఖర్‌రెడ్డి (టీడీపీ) |
| అనంతపురం | : కేశవరెడ్డి (టీడీపీ) |
| కర్నూలు | : విష్ణువర్ధన్‌రెడ్డి (టీడీపీ) |
| కడప | : బి.సూర్యనారాయణరెడ్డి (టీడీపీ) |

### జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) చైర్మన్లు

| | |
|---|---|
| శ్రీకాకుళం | : అవినాష్ చౌదరి(టీడీపీ) |
| విశాఖ | : కొట్ని బాలాజీ(టీడీపీ) |
| విజయనగరం | : గొంప కృష్ణ (టీడీపీ) |
| గుంటూరు | : వడ్రాణం హరిబాబు (టీడీపీ) |
| కృష్ణా | : బండి రామకృష్ణ(జనసేన) |
| నెల్లూరు | : గొనుగోడు నాగేశ్వరరావు (టీడీపీ) |
| చిత్తూరు | : సుబ్రమణ్యం నాయుడు (టీడీపీ) |
| అనంతపురం | : నెట్టెం వెంకటేశ్వర్లు (టీడీపీ) |
| కర్నూలు | : నాగేశ్వరయాదవ్ (టీడీపీ) |
| కడప | : యర్రగుండ్ల జయప్రకాశ్ (టీడీపీ) |

# విశాఖ, గుంటూరు మేయర్ పదవులు టీడీపీ కైవసం

- కుప్పం మునిసిపల్ చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి సెల్వరాజ్

అమరావతి (చైతన్యరథం): గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు నగర పాలక సంస్థ, కుప్పం మునిసిపాలిటీల్లో టీడీపీ జెండా రెపరెపలాడింది. విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్‌గా టీడీపీ అభ్యర్థి పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. జీవీఎంసీ పాలకవర్గ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది.

జిల్లా సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి.. కార్పొరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు హాజరయ్యారు. జీవీఎంసీ మేయర్‌గా కూటమి అభ్యర్థి, టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ ప్రకటించి.. ఆయనకు ధ్రువపత్రం అందజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థకు 2021లో ఎన్నికలు జరిగినప్పుడు మేయర్ పదవికి టీడీపీ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు పేరును అధిష్ఠానం ప్రకటించింది. అప్పట్లో మెజార్టీ రాకపోవడంతో పీలాకు పదవి దక్కలేదు. నాలుగేళ్ల పాటు పార్టీ బలోపేతానికి చేసిన కృషితో పాటు, వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడిన పీలా శ్రీనివాసరావుకు పార్టీ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది.

### గుంటూరు మేయర్‌గా కోవెలమూడి

గుంటూరు నగరపాలక సంస్థ మేయర్గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు. కూటమి బలపరిచిన రవీంద్రకు 34, వైసీపీ మద్దతిచ్చిన వెంకటరెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. దీంతో మేయర్‌గా కూటమి అభ్యర్థి గెలిచినట్లు ప్రిసైడింగ్ అధికారి భార్గవ్ తేజ ప్రకటించారు.

### కుప్పం పురపాలిక చైర్మన్ పదవి టీడీపీ కైవసం..

చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక చైర్మన్ ఎన్నికను సోమవారం నిర్వహించారు. ఐదో వార్డు కౌన్సిలర్ సెల్వరాజ్‌ను టీడీపీ అభ్యర్థిగా, 9వ వార్డు సభ్యుడు ఎస్ డీ హఫీజ్‌ను వైసీపీ ప్రతిపాదించింది. టీడీపీ అభ్యర్థి సెల్వరాజ్‌కు 15 ఓట్లు, వైసీపీ అభ్యర్థి హఫీజ్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో సెల్వరాజ్ గెలుపును ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాసరాజు ధ్రువీకరించారు. దీంతో కుప్పంలో టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు..

కాకినాడ జిల్లా తుని పురపాలక చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకుంది. చైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి.. వైస్ చైర్మన్ ఆచంట సురేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు.

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది.

# మోదీ సభకు లక్షలాదిగా తరలిరానున్న జనం

## - మంత్రి నిమ్మల రామానాయుడు

గుంటూరు (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే రాజధాని అమరావతి నిర్మాణాల పున:ప్రారంభోత్సవ సభలో పాల్గొనడానికి లక్షలాది ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా పెదకాకాని లో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులతో కలసి పాల్గొన్న మంత్రి నిమ్మల మాట్లాడుతూ నాడు జగన్ ప్రతిపక్షంలో ఉండగా, అమరావతిని స్వాగతిస్తున్నామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట తప్పి అమరావతి రాజధాని కాదంటూ మూడు రాజధానుత పేరుతో మూడుముక్కలాట ఆడాడని విమర్శించారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ రాజధాని అని, భవిష్యత్తులో లక్షల కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్రంలోని 16,816 గ్రామాలకు అందిస్తుందన్నారు. వైసీపీ పాలన అంతా విధ్వంసం అయితే, కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు తీస్తోందని తెలిపారు. రైతు కంట కన్నీరు, తల్లి కంట కన్నీరు మంచిది కాదన్నా వినకుండా నాడు జగన్ విధ్వంసం సృష్టించాడని విమర్శించారు. 5 ఏళ్ళ వైసీపీ పాలనలో రూ. 14 లక్షల కోట్లు అప్పు పెట్టారని, రాష్ట్రంలో ఒక్కో వ్యక్తి తలపై జగన్, రూ. 2 లక్షల 40 వేలు అప్పు పెట్టాడని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో మంత్రులు ఎవరు ఏ శాఖ నిర్వహించేవారో తెలిసేది కాదు. ఆయా శాఖలపై, అభివృద్ధి పనులపై ఒక్క సారి కూడా సమీక్ష చేసిన దాఖలాలు లేవు, కనీసం ఆయా శాఖలపై ఆ మంత్రులకు పట్టుకూడా ఉండేది కాదని ఎద్దేవా చేశారు. నాడు ధూళిపాళ నరేంద్రను జగన్ కర్కసత్వంగా, అక్రమ కేసులు పెట్టి, పైశాచిక ఆనందం పొందిన రోజులు ఇంకా గుర్తున్నాయని అన్నారు. తెలుగు జాతి గర్వించేలా, చరిత్రలో నిలిచిపోయేలా అమరావతి పునర్నిర్మాణ సభ జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.



# తరతరాల చిరునామా అమరావతి!

## పునర్నిర్మాణ పనులకు మే 2న ప్రధాని శంకుస్థాపన సందర్బంగా!

తెలుగు సంస్కృతిలో పెనవేసుకుపోయిన పేరు అమరావతి. కొత్త రాజధానికొక కొత్త పేరు కావాలి. తెలుగు ప్రజల ఆశలకు, ఆశయాలకు, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలవనున్న పేరు. రాష్ట్రం మూలమూలలోని ప్రతి పౌరుడూ తనదేనని భావించే పేరు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే గొప్ప పేరు. మానవ జాతి మూలాలనుండీ నేటివరకూ మన సంస్కృతితో మన చారిత్రక వైభవాన్ని స్ఫురణకు తెచ్చేపేరు. సగానికి పైగా ప్రపంచానికి నాగరికతను నేర్పిన ఆ పేరే అమరావతి. ఆ పేరు తలుచుకుంటే చాలు ప్రజాజీవనంలోనూ, సాంస్కృతికరంగంలోనూ, భారతీయ చరిత్రలోనే సర్వోత్కృష్టమైన ఒక మహాయుగం మన కనులముందు మెదుల్తుంది. అజరామరం- అమరావతి. 2019-24 మధ్యకాలంలో విధ్వంస పాలకుల చేతిలో శిధిలమైన అమరావతి స్వప్నం తిరిగి పునర్జీవం దిశగా వడివడిగా అడుగులు వేస్తూ అమరావతి పునర్నిర్మాణ పనులకు మే 2న దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా రూ.లక్ష కోట్ల పనులకు శ్రీకారం చుడుతున్నది కూటమి ప్రభుత్వం. చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిన నాటి అమరావతే నేడు ఆంధ్రుల ఆధునిక రాజధాని నగరంగా మారబోతుంది. ఆ మలుపునకు కారణం, కార్యము కూడా తానే అయి నిలిచిన క్రాంతదర్శి నారా చంద్రబాబు నాయుడు. ఆ కర్మవీరుడు మరో వెయ్యేళ్ళు దీర్ఘకాలిక భవితవ్యాన్ని స్వప్నించి సాకారం చెయ్యబోతున్న మహానగరం అమరావతి. రాజధాని నిర్మాణం అనేది ఒక సువర్ణావకాశం. మళ్ళీ మళ్ళీ వచ్చేది కాదు. వేల సంవత్సరాల కాలగమనంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అవకాశం వస్తుంది. ఆ అవకాశాన్ని, బాధ్యతని సమర్ధవంతంగా నిర్వహించుకోకపోతే చరిత్ర క్షమించదు. అమరావతి రూపంలో ఒక మహానగరాన్ని నిర్మించుకునే అవకాశం ఆంధ్రప్రదేశ్ దక్కింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కొత్తగా నిర్మించాలని తలపెట్టిన అతి పెద్ద నగరం అమరావతి. ఆ చారిత్రిక స్పృహ, ఆ దార్శనికతవున్న నాయకుడు నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నారు. కావునా ఆ అద్భుతానికి సమకాలీకులమై, సాక్షులమై, సారథులౌదాం. మాకు అమరావతి అంటే గోడలు, నీడలు కాదు. రెండువేల సంవత్సరాల మహెూజ్వల చరిత్ర. వర్తమానంలో తీసుకుంటున్న మరో మలుపు, కోట్లాది ఆంధ్రులకు వర్తమానంలో దక్కిన మరో గెలుపు, మరో వెయ్యేళ్ల భవిష్యత్తుకి మేలుకొలుపు. మన జాతిని, దక్షిణాదినే కాదు, ఏకంగా 40కి పైగా దేశాల గమ్యాన్ని, గమనాన్నీ నిర్దేశించింది నాటి అమరావతి. ఇప్పుడు మళ్లీ చరిత్ర పునరావృతం కాబోతోంది. అందుకే ప్రపంచం చూపు ఇప్పుడు మన అమరావతిపై ఉంది. అమరావతి మీద నలుదిక్కుల చూపు సోకుతోంది, అన్ని జాగ్రత్తలు తీసుకొని తల్లీబిడ్డను కలిపే బొడ్డుతాడులా జాతిని, చరిత్రను అనుసంధానిస్తూ అమరావతితో దేశ ప్రజల భావోద్వేగాలను కలపడానికి పదేళ్లనాడే దేశ నలుమూలలా వున్న నదీ నదాలలో ఉప్పొంగే పవిత్ర జలాలు, పుట్టమట్టితో పెద్దలు చేసిన ప్రార్ధనలతో ఆవిర్భవించిన అపురూప అమరావతికి ప్రధాని నరేంద్ర మోదీతో శంకుస్థాపన చేయించారు సీయం చంద్రబాబు. వైసీపీ విధ్వంస విధానాలతో నిలిచిపోయిన అమరావతి పునర్నిర్మాణాన్ని మూడేళ్ళలో పూర్తిచెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొని పనులు పరుగులు పెట్టించబోతున్నారు. ఒకప్పుడు ఇంద్రుడు పాలించిన అమరావతి నగరాన్ని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చెయ్యడానికి ప్రణాళికలు రూపొందించారు చంద్రబాబు.

ఆంధ్రుల రాజధాని అమరావతి నగరం దేశంలోనే తొలి అత్యాధునిక, సాంకేతిక నగరం కాబోతున్నది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అలరారే అరుదైన రాజధానులు- టోక్యో, ఇస్లామాబాద్ ఆసియా, రోమ్, ఫ్రాన్స్, లండన్, బెర్లిన్ (యూరప్), మాస్కో (యూరప్- ఆసియా), వాషింగ్టన్, ఒట్టవా (అమెరికా)లకు అమరావతి దీటుగా నిలవనున్నది. కానీ, ఆ రాజధానులు వేటికీలేని విశిష్టత ఉన్న మహెూజ్వల నగరం అమరావతి. మట్టి పరిమళాల పల్లెలు అంతర్భాగమైన, భిన్నత్వంలోని ఏకత్వాన్ని సొంతం చేసుకున్న అచ్చమైన భారతీయ, ఆదర్శ నగరం- అమరావతి. అశాస్త్రీయంగా జరిగిన రాష్ట్ర విభజనతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం అనివార్యమైంది. ముఖ్యమంత్రి కూర్చునేందుకు కూడా కుర్చీ లేదు. అటువంటి దుస్థితిలో రాష్ట్రపగ్గాలు స్వీకరించిన చంద్రబాబు, ప్రజలందరి ఆకాంక్షలు ప్రతిబింబించే ప్రజా రాజధాని నిర్మాణానికి నడుం బిగించారు. అద్భుత నగరి అమరావతి సాకారమయ్యేలా బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ.. ఏపీ సీఆర్డీఏను నెలకొల్పారు పదేళ్లనాడే. రాజధాని కోసం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. ప్రభుత్వం వద్ద అరచేత గుడ్డి గవ్వ అయినా లేకున్నా.. ప్రపంచంలోనే తొలిసారిగా 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చిన ఘనత అమరావతి రైతులకే దక్కింది. నిజానికి భూసమీకరణ ప్రక్రియ ఇంతకుముందు కూడా కొన్ని చోట్ల అమలైనప్పటికీ అమరావతి కోసం చేసినంత భారీస్థాయిలో ఎక్కడా జరగలేదు. ఈ భూసమీకరణ విధానాన్ని అనుసరించేందుకు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు అధ్యయనం చేయడం.. దేశ విదేశీ ఆర్థిక నిపుణులు ప్రశంసించడం చంద్రబాబు విజన్‌కు నిదర్శనం. కృష్ణా నది తీరాన 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53,647 ఎకరాలలో రూపు దిద్దుకొంటున్న అమరావతి రాజధాని రాబోయే 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని రాజధాని నిర్మాణం చేపట్టారు. భవిష్యత్ అవసరాలు, ఎదురుకాబోయే సవాళ్ళను ఎదుర్కొనే విధంగా, ఢిల్లీ, కోల్‌కతా, బెంగుళూరువంటి అనేక నగరాలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు ఏవీ అమరావతి చరిత్రలో ఎదుర్కోకూడదన్న విధంగా ప్రణాళిక రచించారు. ఇప్పుడున్న జనాభా కోటికి పెరిగినా ఢోకాలేని విధంగా నగర నిర్మాణానికి ప్రణాళిక వేశారు. అమరావతి విజ్ఞాన సమాజానికి వేదిక కానున్నది. ఉత్తమ ప్రమాణాలతో అంతర్జాతీయస్థాయికి పలు ఉన్నత విద్యా సంస్థలు అమరావతిలో కొలువు తీరనున్నాయి. అక్కడికి విట్, ఎస్ఆర్ఎం, అమృత్‌వంటి ప్రఖ్యాత వర్సిటీలు వచ్చాయి. ఎక్స్ఎల్ఆర్ఐ యూనివర్సిటీ, లా స్కూలు వంటి దేశంలో టాప్-10 విద్యాసంస్థల బ్రాంచ్‌లు అక్కడికి రానున్నాయి. కృష్ణా నది తీరాన 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53,647ఎకరాలలో రూపుదిద్దుకొనున్న అమరావతి రాజధానికి నవనగరాలు నవ నాగరీకంగా నిలవనున్నాయి.

అమరావతి పునర్నిర్మాణం మే రెండవ తేదీనుండి గేరు మార్చబోతున్నది. అమరావతిలో నిర్మాణ పనులు జెట్ స్పీడ్‌గా సాగేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతికి అడుగడుగునా అడ్డంకులు ఎదురయినా అంతిమంగా మాత్రం అడుగు బలంగా పడబోతోంది. మొదటి అడుగుతోనే ప్రపంచం దృష్టిని ఆకర్షించిన అమరావతి అనుపానులు కళ్లముందు కనిపించడానికి మరో మూడేళ్లు పట్టవచ్చు. రాజధాని అంటే కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా డైనమిక్‌గా ఉండబోతుంది. ప్రతి తెలుగువాడు మాకు అమరావతి గొప్ప రాజధాని ఉందని గర్వంగా తలెత్తుకునేలా ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ప్రపంచంలో టాప్-5 నగరాల్లో ఒకటిగా అమరావతిని నిర్మించాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కొత్తగా నిర్మించాలని తలపెట్టిన అతి పెద్ద నగరం అమరావతి. చక్కటి జనావాసాలతో, విశాలమైన రహదారులు, అత్యుత్తమ ప్రజారవాణా, హాయిగొలిపే పచ్చదనం, ఆహ్లాదాన్నిచ్చే వినోద కేంద్రాలు, క్రీడా మైదానాలు, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్ధాల శుద్ధి కేంద్రాలు, ఇలా అమరావతిని సర్వశ్రేష్ఠ నగరంగా ప్రపంచ పటంలో నిలపడానికి తొమ్మిది థీమ్ సిటీలను, 27టౌన్ షిప్‌లుగా అమరావతి నగర నిర్మాణ ప్రణాళికలు రూపొందించారు. 5-10-15 కాన్సెప్ట్‌తో అత్యవసర సేవలకు 5 నిముషాలు, వినోద, విహార ప్రదేశాలకు పది నిముషాలు, కార్యాలయాలకు 15నిముషాల్లో ప్రజలు కాలి నడకన చేరుకునేలా ప్రణాళిక తయారు చెయ్యడం అమరావతి నగరం ప్రత్యేకత. వెయ్యేళ్ళ ముందు చూపుతో పగడ్బందీ వ్యూహాలతో సమకాలీన భారతదేశంలో నిర్మితమైన నగరాలు, రాజధానులు ఎదుర్కొన్న ఇబ్బందులు సమస్యలు, తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నారు. అందుకు సులభ, సుస్థిర జీవనానికి కావాల్సిన ప్రతి అంశాన్నీ ప్రాధాన్యతగా తీసుకొని ప్రజారాజధానిని నిర్మిస్తున్నారు. అందుకు అనుగుణంగా రాజధానిలో పరిపాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య, క్రీడా, మీడియా, పర్యాటకవంటి తొమ్మిది థీమ్ సిటీలను నిర్మించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రపంచానికే గర్వకారణం కానున్నది. రాజధాని నిర్మాణం జరగకూడదని కొందరు ప్రభుద్దులు ఉద్దేశ్యపూర్వకంగా పనిగట్టుకొని విషప్రచారం చేస్తున్నారు. కావునా అమరావతిపై విషం చిముతున్న విష పురుగులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అమరావతికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా అంతిమంగా మాత్రం విజేతగా నిలిచింది అమరావతి. మొన్నటి ఎన్నికల్లో తెలుగు ప్రజలు తెలివిగా వ్యవహరించి రాజధాని అమరావతి నిర్మాణ సారధ్యాన్ని దార్శనికుడు, పాలనాదక్షుడు చంద్రబాబు చేతిలో పెట్టారు.

- నీరుకొండ ప్రసాద్

# మోదీ పర్యటనపై హోంమంత్రి సమీక్ష

## పాల్గొన్న మంత్రులు కొల్లు, వాసంశెట్టి, జనార్దన్‌రెడ్డి



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం సమీక్ష జరిగింది. కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. మే 2న జరిగే అమరావతి నిర్మాణ పునః ప్రారంభ పనులకు శంకుస్థాపన కార్యక్రమంపై చర్చించారు. జగన్‌రెడ్డి మూడు రాజ ధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని, ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలిరానున్నారని, ఒక్క కృష్ణా జిల్లా నుంచే లక్ష మంది వస్తారని అంచనా వేస్తున్నామని వివరించారు. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా అధికారులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మన అమ రావతి నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టా రు.. ఇప్పుడు ప్రజల రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టబో తున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, వెని గండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మాజీ మంత్రి పీతల సుజాత, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు.







# వైసీపీ నాయకుల భూ కబ్జాలపై ఫిర్యాదులు

## న్యాయం చేయాలని బాధితుల గోడు

## ప్రజావినతుల్లో నాయకులకు వినతులు

## అర్జీలు స్వీకరించిన మాణిక్యరావు, గుమ్మడి



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అర్జీలు స్వీకరించారు. తన భర్త చనిపోవడంతో కోర్టులో ఉన్న భూమిపై వైసీపీ పార్టీలో ఉన్న తన మరిది నారక రాజారెడ్డి అక్రమంగా భూమిలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నాడని అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మజరా నారక వాండ్లపల్లి గ్రామానికి చెందిన నారక పాపులమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ప్రభుత్వంలో తన స్థలంలోకి వెళ్లకుండా గేటును అడ్డంగా పెట్టారని కడప జిల్లా వల్లూరు మండలం పైడి కాలనీకి చెందిన ఆకుల వెంకటసుబ్బయ్య ఫిర్యాదు చేశా డు. దాన్ని తొలగించి తమ హక్కుగా ఉన్న దారిలో వెళ్లేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తప్పుడు సమాచారం ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసిన బీ.విశ్వనాథరెడ్డి నామినేషన్‌పై విచారించి చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా పెద్ద మండ్యం గ్రామానికి చెందిన బి.సోమశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

గ్రామంలో టీడీపీ తరపున యాక్టివ్‌గా ఉన్నామన్న కారణంతో 2019 ఎన్నికల్లో వైసీపీ నాయకులు కావాలని తమను రెచ్చగొట్టి అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బంది పెట్టారని కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుగు నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని విజ్ఞప్తి చేశాడు. అలాగే తమ గ్రామంలో పాఠశాల స్థలాన్ని ఆక్రమించు కుని అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేసిన వ్యక్తు లు యత్నిస్తున్నారని.. అధికారులు దాన్ని అడ్డుకుని..పాఠశాలకు ప్రహరీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాడు.

తన తండ్రి పేరుపై ఉన్న పొలానికి సంబంధించి పాస్‌బుక్‌కు డూప్లికేట్ బుక్ ఇవ్వమంటే అధికారులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలానికి చెందిన జె.విజయసారథి ఫిర్యాదు చేశాడు. దయచేసి తమ సమ స్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

వీలునామా ద్వారా భాగ పరిష్కారం అయిన భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వకుండా టి.భాస్కర్ అనే వ్యక్తి అడ్డుపడుతున్నాడని.. అతనికి భూమికి సంబంధం లేకపోయినా అధికారులు పాస్ పుస్తకాలు ఇవ్వడంలేదని చిత్తూరు జిల్లా చిత్తూరుకు చెందిన సి.దొరై ఫిర్యాదు చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

ఇంటర్ ఎడ్యుకేషన్‌లో పార్ట్ టైమ్ జూనియర్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్న తమకు గత ప్రభుత్వంలో 2023 ఏప్రిల్, మే నెలల్లో ఆపిన రెండు నెలల జీతం ఇంకా రాలేదని.. దానిని త్వరగా ఇప్పించాలని తిరుపతి జిల్లా పాకల మండలానికి చెందిన నాగరాజ నాయుడు అభ్యర్థించారు.



పెద్దకాకాని మండలం వెంకట కృష్ణాపురం గ్రామంలో తమకు పొలం ఉందని.. దానికి సంబంధించిన వీలునామా ప్రకారం తమకు రావాల్సిన కౌలును కూడా తన అన్న య్య తీసుకుంటూ అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని గుంటూరుకు చెందిన పిట్టల శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తమకు ఉన్న స్థలాన్ని క్రోసూరు రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు మొదట సెంట్లుగా డబ్బులు కట్టించుకున్నారని పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన గడ్డం కుమారి తెలిపారు. తరువాత మళ్లీ సెంట్లు కాదని గజాల్లో డబ్బులు కట్టించుకుని.. మొదట కట్టిన డబ్బులు మూడేళ్లయినా తనకు తిరిగి చెల్లించలేదని వివరించారు. వెంటనే ఆ డబ్బులను తిరిగి ఇప్పించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలు రాకుండా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా గత ప్రభు త్వంలో తమను ఇబ్బంది పెట్టారని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం రాజంపల్లి చెంచుకాలనీకి చెందిన జల్లా రామారావు ఫిర్యాదు చేశారు. తమకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.







# ఏనుగుల దాడులపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

**ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం - రైతు దుర్మరణంపై టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్ష**



అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపుల మూలంగా పంటలు ధ్వంసం కావడం, కొందరు రైతులు దుర్మరణం పాలవుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్న క్రమంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్య మంత్రి, అటవీ పర్యావరణ మంత్రి పవన్‌కళ్యాణ ఆదేశించారు. ఇటీవలే తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లులో ఒక కౌలు రైతు ఏనుగుల దాడిలో చనిపోవడం, తాజాగా పాకాల మం డలం గానుగపెంటలో పంటలు ధ్వంసం చేసిన ఘటనలపై అటవీ శాఖ ఉన్నతాధికా రులతో టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఏనుగులతో ప్రజలకు, ప్రజల మూలంగా ఏనుగులకు హాని కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏనుగుల మందలు అటవీ ప్రాంతాల నుంచి సమీప గ్రామాలకు వస్తున్న దృష్ట్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలిఫెంట్ కారిడార్‌లో భాగంగా ఏనుగుల మందలు, ఒంటరి ఏనుగులు ఎటు వెళుతున్నాయో ట్రాక్ చేయడంలో అధునాతన సాం కేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు ఎలిఫెంట్ ట్రాకర్స్ సేవలు స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తక్షణమే ఏర్పాటు చేయాలని పీసీసీఎఫ్‌ను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుపతి డీఎఫ్‌వో పి.వివేక్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. చిత్తూరు డీఎఫ్‌వో ఎస్.భరణితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ కు సంబంధించిన పీలేరు, తిరుపతి డీఎఫ్‌వోలు, తిరుపతి సబ్ డీఎఫ్‌వోలతో పాటు తిరుపతి భాకరపేట, పనపక్కం, చిత్తూరు ఈస్ట్, చిత్తూరు వెస్ట్ పరిధిలో ఎఫ్ఆర్‌వోల టీమ్స్, పది మంది ఎలిఫెంట్ ట్రాకర్స్ ఈ టాస్క్‌ఫోర్స్‌లో ఉంటారు. వీరి బాధ్యతలను కూడా నిర్దేశిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు.



## ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి

- **ఆపరేషన్ గ్రీన్స్ కింద నిధులివ్వండి**
- **పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్**
- **కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు విజ్ఞప్తి**

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టు బడి ఉందని తెలిపారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్తం రూ.9.76 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడా నికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ.34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలి పారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని కోరారు. ఇప్పు డున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఐఐటీలో ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ.2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన అంశాలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి భరత్ తెలిపారు.

# వైసీపీకి ఇక మనుగడ లేదు

- **రైతును, తల్లిని మోసగించిన జగన్**
- **మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**



పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీకి భవిష్యత్తులో రాష్ట్రంలో మనుగడ లేదని, ఓట్లు అడిగే అర్హత కోల్పోయారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకల కోడేరు, వెంకటాపురం గ్రామాల్లో రూ. 86 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. లంకలకోడేరులో 20 లక్షలతో కోడేరు నెంబర్ వన్ బ్రాంచ్ ఛానల్ పై, గ్రావెల్ రహదారి నిర్మాణ పనులు, ఇదే కాలువపై మరో రూ.9.99 లక్షలతో తవ్వకం పనులు ప్రారంభించారు. వెంకటాపురంలో రాపాక ఛానల్ పై 41.50 లక్షలతో గ్రావెల్ రహదారి నిర్మాణ పనులు, ఇదే కాలవపై రూ.9.95 లక్షలతో తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్‌కు 151 సీట్లు, 50 శాతం ఓట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఐదేళ్ల పాలనలో రైతాంగానికి ఉపయోగపడే పంట కాలువలు, డ్రైన్‌లలో తట్ట మట్టి, రూపాయి పనికి నోచుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో 80 శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నప్పటికీ రైతులకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. మరి జగన్ పార్టీ పెట్టుకొని ఎవర్ని ఉద్ధరించారో అని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. రైతు, తల్లి కంట కన్నీళ్లు పెట్టించుకున్నాడని ఆ రెండింట్లోనూ జగన్ వైఫల్యం చెందాడని మంత్రి రామానాయుడు తెలిపారు.

గత టీడీపీ ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గంలో పంటకాలవలు, డ్రెన్లు వెంబడి పెద్ద ఎత్తున గ్రావెల్ రహదారి నిర్మాణాలు చేపట్టామని, నేడు మళ్లీ కూటమి ప్రభుత్వంలోనే ఆ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ చొప్పల రజిని, సర్పంచ్ పెనుమత్స వివేక్ వర్మ, కోడి విజయభాస్కర్, నెక్కంటి అదినారాయణ, పెనుమత్స సత్యనారాయణ రాజు, ఆదూరి శ్రీనివాస్, పెనుమత్స వెంకట సూర్యనారాయణ రాజు, కుడక కోటేశ్వరరావు, నెక్కింటి దుర్గారావు వేగేశ్న వెంకట సూర్యనారాయణ రాజు, సరేళ్ళ ఓంకార్, చాగంటి అన్నవరం, ఆకుల బ్రహ్మాజీరావు, దమ్ము వెంకటేశ్వరరావు, డ్వాక్రా సిబ్బంది, కలిదిండి వెంకట రామకృష్ణంరాజు, గోగీ శ్రీకాంత్, పరస ఏడుకొండలు, గొట్టుముక్కల శివరామకృష్ణ, ధన కోటేష్, పరసా వెంకటేశ్వర్లు, నక్క కుటుంబరావు, పరసా నాగరాజు, దాసరి ఏడుకొండలు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెనుమత్స రామలింగరాజు, కలిదిండి భాస్కర్ రాజు, ఇంటి శ్రీరాముడు, అంగర చిన్న అండెకోటి వీరభద్రం, పసుపుల సూరిబాబు, మద్దు సత్యనారాయణ, కె.వి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

- **వేట నిషేధ కాల భృతి రూ.20 వేలకు పెంచాం**
- **అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం**
- **మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



సింగరాయకొండ(చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి, వారి ప్రాంతాల సమ గ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సోమవారం సింగరాయకొండ మండలం పాకల పల్లెపాలెంలో నిర్వహించిన బ్యాంకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గంలో 1556 మంది మత్స్యకారులకు రూ.3.11 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. సింగరాయకొండ మండలంలో 1465 మంది, టంగుటూరు మండలంలో 91 మంది మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున లబ్ది కలుగుతుందని తెలిపారు. గతంలోనూ మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింద న్నారు. వేట సమయంలో చనిపోతే రూ.5 లక్షలు చంద్రన్న బీమా అందించామని, సబ్సిడీపై మోపెడ్లు, ఆటోలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2014 - 19 కాలంలో మూడు తుఫాను షెల్టర్‌లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మత్స్యకారుల సంక్షేమానికి, వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన ఈ 10 నెలల కాలంలోనే పాకల గ్రామంలో రూ.1.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టడమే దీనికి నిదర్శనమ న్నారు. మత్స్యకారుల కుటుంబాల్లోని బాలికలు చదువుకోవడానికి సింగరాయకొండలో పాఠశాల నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ దిశగా ఇప్పటికే స్థలం కూడా కేటాయించామని తెలిపారు. పాకలలో ఓల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. పోతయ్య పాలెంలో బీచ్ రోడ్డును రెండు నెలల్లో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. తీరప్రాంతాల్లోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫిష్ డ్రయింగ్ ప్లాట్‌ఫారాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. బిసి కార్పొరేషన్ రుణాలలో ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పాకలకు రామతీర్థం మంచినీరు తీసుకురావడంపై దృష్టి సారిస్తామన్నారు. ముందుగా రూ.30 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంటు రోడ్లు, సైడు కాలువలను, రూ.15 లక్షలతో నిర్మించిన పల్లెపాలెం బీచ్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం తీర ప్రాం తంలోని కమ్యూనిటీ హాలులో చెక్కుల పంపిణీకి హాజరయ్యారు.

# పెట్టుబడులు అడ్డుకునేందుకే జగన్‌రెడ్డి కుట్రలు

- దోపిడీ ముఠా, ఫేక్ ముఠాను సూటిగా ప్రశ్నిస్తున్నా
- 99 పైసలకే ఎకరా కట్టబెట్టామా..ఆధారముందా?
- కడపు మంటతో విషప్రచారం చేయడం సిగ్గుచేటు
- అభివృద్ధిని అడ్డుకునేందుకు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు
- నిబంధనలకు లోబడే ఉర్సాకు భూముల కేటాయింపు
- వైసీపీ పాలనలోలాగా జీవోలను మాయం చేయలేదు
- తమ జీవోల వెబ్‌సైట్ అంతా పబ్లిక్ డొమైన్‌లోనే ఉంది
- తప్పుడు రాతలకు ఫేక్ నేతలు సమాధానం చెప్పాలి
- జీవోలను దాచిపెట్టిన 420 ప్రభుత్వం జగన్‌రెడ్డిది
- వైజాగ్ టెక్‌పార్క్‌కు నాడు భూమి కేటాయించలేదా?
- ఆయన కేటాయించిన రేటుకే మేము కేటాయిస్తే తప్పా?
- మీరు తీయమన్న సినిమా తీసిన వారికి భూములిస్తారా?
- మీ పార్టీ ఆఫీసులు, మీ స్వాములకు దోచిపెట్టలేదా?
- విశాఖను కబ్జా చేసి ప్రజలను లూటీ చేసింది మీరు కాదా?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి దొంగల ముఠా, దోపిడీ ముఠా, ఫేక్ ముఠాను తాను సూటిగా ప్రశ్నిస్తున్నా..తమ ప్రభుత్వం ఉర్సాకు 99 పైసలకే ఎకరాను కట్టబెట్టా మని వారు చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు ఆధారాలు ఏంటో బయటపెట్టాలని స్వచ్ఛాం ధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ డిమాండ్ చేశారు. టీడీపీ కేంద్ర కార్యా లయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం స్వంత ఖజానాను నింపుకోవడం కోసం మాత్రమే జగన్‌రెడ్డి పనిచేశాడు..అందుకే ప్రజల చేతిలో చీవాట్లు తిని 11 సీట్లకే పరిమితమైనా గుణపాఠా లు నేర్చుకోవడం లేదని హితవుపలికారు. 2019 –2024లో పైసా పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను వెనక్కి తరిమేశాడు.. తన జే ట్యాక్స్‌తో రాష్ట్రంలో ఉన్న కంపెనీలు పారిపోయాయి.. ప్రజలు చావు దెబ్బకొట్టినా బుద్ధి మార్చుకోకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.

అవినీతి సొమ్ముతో పెట్టిన ఫేక్ మీడియాతో ఇష్టానుసారంగా తప్పుడు రాతలు రాయిస్తున్న వారు.. విశాఖను రాజధానిని చేస్తానని చెప్పి వందల వేల ఎకరాలు కబ్జా చేసి విశాఖను, ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మళ్లీ ఉత్తరాంధ్ర ను నిలబెట్టే ప్రయత్నం చేస్తూ కంపెనీలను తీసుకువస్తూ.. కొన్ని వేల కోట్ల పెట్టుబడులు విశాఖ, ఉత్తరాంధ్రకు తీసుకువస్తుంటే వైసీపీ నేతలు కడుపు మంటతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెట్టుబడులు తెస్తుంటే విషప్రచారమా?

జనాలను రోడ్డున పడేస్తే మళ్లీ వారిలో ఆశలు చిగురింపజేస్తారా? దోచుకుతిన్న ప్రాంతానికి మళ్లీ పెడుబడులు తీసుకువస్తారా? అని వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వం పై కడుపుమంట. అందుకే మేము తీసుకువస్తున్న పెట్టుబడులపై అబద్ధపు రాతలు రాయి స్తున్నారు. యూఎస్‌ఏకు చెందిన ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాదాపు రూ.5196 కోట్ల పెట్టుబడితో 2500 మందికి ఉపాధిని కల్పించేలా డేటా సెంటర్, ఐటీ ఆఫీసును నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇస్తే డేటా సెంటర్‌కు 56.36 ఎకరా లు, ఐటీ పార్క్ కోసం మూడున్నర ఎకరాల కేటాయింపులు చేస్తే దానిపై విషం కక్కు తున్నారు. దిక్కుమాలిన జగన్ పత్రికలో ఊరు పేరు లేని కంపెనీకి ఎకరం 99 పైసలకే అంటూ తప్పుడు రాతలు రాస్తున్నారు. దేని ఆధారంగా తప్పుడు రాతలు రాస్తూ ప్రజల ను మభ్య పెడుతూ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకుంటున్నారు. వాస్తవాలను ప్రజ లకు తెలియజేయాలన్న ఆలోచనతోనే ప్రజల ముందుకు వచ్చా. మీకులా జీవోలను దాచి పెట్టలేదు. జీవోలను మాయం చేయలేదు. జీవోల వెబ్‌సైట్‌ను మూసివేయలేదు. జీవోల ను దాచిపెట్టిన 420 ప్రభుత్వం జగన్‌రెడ్డిది. మేము క్లియర్‌గా చెబుతున్నాం..టాటాకు 21.16 ఎకరాలు 99 పైసలకు కేటాయించాం. ఇందులో తప్పేముంది. నేడు టీసీఎస్ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. నేడు టీసీఎస్ దేశంలోనే ఒక అగ్రగామి ఐటీ కంపెనీ. దీనికి సంబంధించిన జీవోను కూడా విడుదల చేశాం. ఆ జీవోను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం. ఇది ప్రజలందరూ చూస్తున్నారు. టీసీఎస్‌కు 99 పైసలకు భూములు కేటాయించడం తప్పు అని మీరు చెప్పగలరా? ఇవాళ మన రాష్ట్రానికి రూ.1370 కోట్లు పెట్టుబడి తీసుకురావడం తప్పా? 12000 మందికి ఉపాధి కల్పించడం నేరమా? ఉర్సాకు భూమి కేటాయిస్తున్నట్లు ఇంకా జీవో విడుదల చేయలేదు. భూమి కేటాయింపు లపై స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులో వచ్చిన ప్రతిపాదనను ఆమోదించాం. కేటాయించిన భూముల్లో ఐటీ పార్క్ కోసం ఇచ్చిన మూడున్నర ఎకరాలు ఎకరం కోటి చొప్పున కేటాయించేందుకు ఆమోదించాం. డేటా సెంటర్ కోసం కాపులుప్పాడ ఫేజ్ 1లో 56.36 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలు చొప్పున కేటాయించేందుకు నిర్ణయిం చాం. ఇదే అంశాన్ని ఆ తరువాత జరిగిన క్యాబినెట్‌లో ఆమోదించాం. ఈ దిక్కుమాలిన అవినీతి పత్రిక.. ఈ ఫేక్ వైసీపీ నాయకులు..అభివృద్ధి ద్రోహి జగన్‌రెడ్డి



ప్రచారం చేస్తు న్నట్లు 99 పైసలకు భూములకు కేటాయించలేదని తెలిపారు.

## పరిశ్రమలు తరిమేసి ఉత్తరాంధ్రను దోచుకుతిన్నారు

అదే ఐటీ పార్క్‌లో వైజాగ్ టెక్‌పార్క్ లిమిటెడ్‌కి ఎకరం రూ.కోటి చొప్పున జగన్ రెడ్డి భూమిని కేటాయించిన మాట వాస్తవమా కాదా? మీరు కేటాయించిన రేటుకే మేము మరో కంపెనీకి భూమి కేటాయించి క్యాబినెట్‌లో తీర్మానం చేస్తే మీరు ఎలా తప్పు బడతా రు? కడపు మంటతో విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రాకూడదనే.. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదనే రాక్షస మూకలా వ్యవహరిస్తున్నారు. అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సారథ్యంలో మళ్లీ నిలబెట్టే ప్రయ త్నం చేస్తున్నాం. దానికి అడ్డుపడే ప్రయత్నం వైసీపీ నేతలు చేస్తున్నారు. ఋషులు యాగం చేస్తుంటే రాక్షసులు అడ్డుపడినట్లు అడ్డుపడుతున్నారు. జగన్‌రెడ్డి మీడియా ముం దుకు వచ్చి ఎగతాళి చేస్తున్నాడు.. ఉర్సాను ఉల్సా.. లులూను లిల్లీ అంటూ పిచ్చి పిచ్చిగా సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి తరిమేసిన లులూను మరలా తిరిగి విశాఖకు తీసుకువస్తే ఎగతాళి చేస్తున్నాడు. నా ఉత్తరాంధ్ర, నా వైజాగ్ అని రాజ ధానిని చేస్తానని చెప్పి రుషికొండకు గుండు కొట్టాడు. రూ.500 కోట్లతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి ప్యాలెస్ కట్టుకున్నాడు. రూ.50 లక్షలతో బాత్ టబ్, రూ.30 లక్షల తో మసాజ్ టేబుల్, రూ.25 లక్షలతో కమోడ్‌లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. ఇదే జగన్‌రెడ్డి వైజాగ్‌కు తీసుకువచ్చింది. జగన్ తన విలాసాల కోసం ప్రజల సొమ్మును నాశనం చేశా డు. నేడు ఉత్తరాంధ్ర అభివృద్ధికి, ఉత్తరాంధ్ర బిడ్డలకు ఉద్యోగాల కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి పెట్టుబడులు తెస్తుంటే బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## జగన్‌రెడ్డికి తెలిసింది క్విడ్ ప్రోకో భూములు దోయడమే

జగన్‌రెడ్డి ఐదేళ్లలో కేవలం 5 సార్లు మాత్రమే ఎస్ఐపీబీ మీటింగ్‌లు పెట్టాడు.. పరిశ్రమలు తేకపోగా ఉన్న పరిశ్రమలను కూడా తరిమికొట్టారు. నేడు కూటమి ప్రభు త్వం ఏర్పడిన 10 నెలల్లోనే 5 సార్లు ఎస్ఐపీబీ సమావేశమై దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అమోదం తెలిపింది. ప్రతి జిల్లాలో విలువైన స్థలాలను ఆక్రమించుకుని ఎకరానికి నెలకు రూ.వెయ్యి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ జిల్లా కార్యాలయాలకు 44 ఎకరాలు అక్రమంగా నాటి జగన్ సర్కార్ కేటాయించింది. దీనికి ఏం సమాధానం చెబుతారు? మీ తండ్రి క్విడ్ ప్రోకోలో వాన్‌పిక్ పేరుతో కొన్ని వేల ఎకరాలు, ఇడుపు లపాయ ఎస్టేట్ కోసం దళితులకు దక్కాల్సిన 600 ఎకరాలను కబ్జా చేస్తే నాడు టీడీపీ గట్టిగా నిలదీస్తే నిస్సిగ్గుగా తప్పు చేశామని అసెంబ్లీలో ఒప్పుకున్న చరిత్ర మీది. వైఎస్ కుటుంబంపై సినిమా తీసిన యాత్ర 2 డైరెక్టర్‌కు హార్సిలీ హిల్స్‌లో 2 ఎకరాలు ఉచితం గా కట్టబెట్టారు. మీరు తీయమన్న సినిమా తీస్తే భూములు ఇచ్చేస్తారా? రాజగురువు శార దాపీఠానికి కోట్లు విలువైన 15 ఎకరాలను కేవలం రూ.15 లక్షలకే జగన్‌రెడ్డి దారా దత్తం చేశారు. బినామీలకు, సొంత పార్టీ నేతలకు అక్రమంగా భూములు కేటాయిం చిన మీరా అభివృద్ధి, భూ కేటాయింపులపై మాట్లాడేది అని ప్రశ్నించారు.

ఉర్సా కంపెనీపై బురదజల్లడం సిగ్గుచేటు

నిబంధనలకు లోబడే ఉర్సా కంపెనీకి భూములు కేటాయించడం జరిగింది. కంపెనీ పెట్టాల్సిన పెట్టుబడులు పెట్టాక, ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చాకే సెల్ డీడ్ ఇస్తారు. కంపెనీ చెప్పిన ప్రకారం పెట్టుబడులు పెట్టకపోయినా.. ఉద్యోగాలు కల్పించ కపోయినా ఆ భూమిని మళ్లీ వెనక్కి తీసుకోవడం జరుగుతుంది. ఇది సెల్ అగ్రిమెంట్ లో చాలా క్లియర్‌గా రాయడం జరిగింది. ఇది మీడియాలో కూడా వచ్చింది. వైసీపీ ప్రభుత్వంలోలా మేము ఏది దాచిపెట్టలేదు. మా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుం ది. ఏ పనిచేసినా మా ప్రభుత్వం రాష్ట్ర హితం కోసం పనిచేస్తుంది. రాష్ట్రానికి మేలు చేసే కార్యక్రమాలు చేస్తుంది. వైసీపీలా స్వామీజీలకు, సినిమాలు తీసిన వారికి, పార్టీ కార్యక్రమాల కోసం కేటాయించలేదు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కంపెనీలకు భూములు కేటాయిస్తుంటే.. అకారణంగా ఉర్సా కంపెనీ ప్రతినిధులపై ఆర్థిక స్తోమత లేదని బుర ద చల్లుతున్నారు. జయశేఖర్ తాళ్లూరి నెట్‌వర్త్ రూ.2,584 కోట్లు, హరిష్ నెట్‌వర్త్ రూ.924 కోట్లు, కౌసిక్ పెందుర్తి నెట్‌వర్త్ రూ.191 కోట్లు, సతీష్ అబ్బూరినెట్ వర్త్ రూ.62.98 కోట్లు మొత్తంగా ప్రమోటర్ల నెట్‌వర్త్ రూ.3,761 కోట్లు ఉంది. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే వారిపై బురద చల్లడం సిగ్గుచేటు. ఎంతసేపు క్విడ్ ప్రోకో వ్యాపారం తప్ప.. నిజాయితీగా పనిచేసే వారితో మాట్లాడటమే వైసీపీ నేతలకు తెలి యదు. జయశేఖర్ తాళ్లూరికి చెందిన కంపెనీల రెవెన్యూ. 2023లో 2.5 బిలయన్ డాలర్లుగా ఉంది. కౌశిక్ పెందిర్తికి చెందిన జోబాక్స్ కంపెనీ సంవత్సరానికి 400 మిలియన్ డాలర్లు రెవెన్యూ సాధించింది. వీరి బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశాకే ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డు వారు గతంలో ఉన్న జీవోల ఆధారంగా భూములు కేటా యించడం జరిగింది. దాన్ని కూడా తప్పుపడుతున్న దుర్మార్గులు మీరు. వైసీపీ ఉన్మా దులకు ప్రజలే బుద్ధి చెబుతారని హితవుపలికారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి - వైద్యాధికారులతో సమీక్షలో మంత్రి డోలా

ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు తమ ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, కొండపి నియోజకవర్గ వైద్య అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐపీ విభాగంలో మేల్ వార్డు, ఫీ మేల్ వార్డు, స్టోర్ రూమ్‌లకు సంబంధించి పలు మార్పులపై చర్చించారు. ఒంగోలు రిమ్స్‌లో పెయింటింగ్ పనులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు, పరికరాలు ఏర్పాటు చేస్తాం. అధికారులు, వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి మంచి పేరు తీసుకురావాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక వైద్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తుందని మంత్రి తెలిపారు.



చైతన్యరథం

# వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యం

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం మానాలి
- నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు
- స్వచ్ఛతపై అవగాహనకు త్వరలో రూట్ మ్యాప్
- ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ
- స్వచ్ఛతపై ప్రణాళికలు: కొమ్మారెడ్డి పట్టాభిరామ్




విజయవాడ (చైతన్యరథం): వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు పంచాయతీ, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై సోమవారం ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించా రు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ప్రతిరోజూ 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ వస్తుందన్నారు. గత ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 లోపు చెత్తనంతా తొలగించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ తొలగిం చడం ఎంతో సవాల్‌తో కూడుకున్నదని, ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొల గించడానికి తీసుకుంటున్న విధానాలను అధ్యయనం చేసి మన రాష్ట్రంలో అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ఏరోజుకారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్న దృక్పథంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రం మొదటిస్థానంలో నిలిచేలా కృషి చేస్తామని వివరించారు. ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. చెత్తపై అవగాహనకు విస్తృత ప్రచారం, రీసైక్లింగ్‌పై చైతన్యం కలిగించేందుకు అవగాహన కార్య క్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. అందులో భాగంగాం ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నారని, దీంతో ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి? ఎలాంటి ప్రచారం నిర్వహించాలి అనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

**ప్రజలు భాగస్వాములు కావాలి:**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడి పట్టాభిరామ్ మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరూ భాగస్వాముల వ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడకి వచ్చిన స్టేక్ హోల్డర్స్ అంతా ఎంతో అనుభవజ్ఞులని వారి సలహాలు, సూచనలు స్వీకరించి స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రణాళికలు రూపొందిస్తామని వివరించారు. అలాగే గత నెల యూరప్ పర్యటన సందర్భంగా 8 దేశాల్లో జీవన శైలి, స్వచ్ఛతపై ప్రజల్లో అవగా హన అమోఘ మన్నారు. అక్కడి ప్రజలు సైతం ప్లాస్టిక్ బిన్‌లో ప్లాస్టిక్, పేపర్ బిన్‌లో పేపర్ వేస్తు న్నారని తెలిపారు. మన రాష్ట్రంలో కూడా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. విద్యా ర్థులు, మహిళలు, ఉద్యోగులు వారికి తగిన కంటెంట్ ప్రణాళికాబద్ధంగా తయారు చేసి ఇస్తే ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. విదే శాల్లో పిల్లలకు చిన్నప్పటి నుంచే ఎడ్యుకేషన్‌లో స్వచ్ఛతపైన పాఠ్యాంశాలు ఉన్నాయని..అలాగే రాష్ట్రంలో కూడా మున్సిపల్ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠ్య పుస్తకాలలో స్వచ్ఛత పాఠ్యాంశాలు ఉంటే స్వచ్ఛతపై అవగాహన పెరు గుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మన రాష్ట్రం గతేడాది 6 స్థానంలో ఉందని, ఈ ఏడాది మన రాష్ట్రం ర్యాంక్ మరింత మెరుగుపరు చుకునేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్‌ను డ్రైయిన్లలో వేయరాదన్నారు. అనంతరం మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, మున్సిపల్ పట్టణాభివృద్ధి డైరక్టర్ సంపత్‌కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొ రేషన్ ఎండీ పి.అనిల్‌కుమార్‌లు ఐఈసీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎన్జీవో సంస్థలు, స్టేక్ హోల్డర్స్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ ప్రతినిధులు, పంచాయ తీ, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా అమరావతి

- పొరుగు రాష్ట్రాలకు ధీటుగా రాజధాని
- అభివృద్ధి వికేంద్రీకరణతో సమ న్యాయం
- 175 నియోజకవర్గాలకు ఉద్యోగాల కల్పవల్లి
- రైతుల భూములతోనే రాజధాని నిర్మాణాలు
- జగన్‌రెడ్డి విషప్రచారం రాష్ట్ర ద్రోహం కాదా?
- నాడు స్థానిక సంస్థలు, సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్లింపు
- కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి వైపు అడుగులు
- తక్కువ సమయంలోనే రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు
- అధిక భాగం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకే
- స్థానిక సంస్థలకు నిధులతో నిజమైన వికేంద్రీకరణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సబ్‌ప్లాన్ నిధులు
- ప్రతి కుటుంబ అభివృద్ధికి పీ 4 అమలుకు శ్రీకారం

అమరావతి..రాజధాని నగరం మాత్రమే కాదు.. 175 నియోజకవర్గాల ప్రజల కలల రాజధాని.. శాతవాహునులు ఏలిన ప్రదేశం బౌద్ధం విలసిల్లిన నేల.. రోడ్డు, రైలు, ఆకాశ మార్గాల కనెక్టివిటీతో అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న ప్రాంతం..కృష్ణా నది తీరంలో రాష్ట్రం నడిబొడ్డున నిర్మితమవుతున్న అమరావతి.. న్యాయం, వైజ్ఞానిక, ఆర్థికం, పరిపాలన మొదలైన నవ నగరాలతో యావత్ రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తుంది. ఈ మహానగరం ప్రజా రాజధానిగా..రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా అత్యుత్తమంగా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర యువతకు సుమారు 50 లక్షల ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఐటీ, ఫైనాన్స్, లాజిస్టిక్స్, టూరిజం వంటి రంగా లలో అమరావతి ఒక నాలెడ్జ్, ఆర్థిక హబ్‌గా మారుతుంది. జాతీయ, అంతర్జాతీ య సంస్థలు ఇక్కడ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర జీడీపీకి గణనీ యమైన దోహదం చేస్తాయి. అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం, స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా ఒక సంకల్ప యాత్ర. అమరావతి రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక రంగాలలో అగ్రగామిగా నిలపడంతో పాటు ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరునికి సమృద్ధి గౌరవాన్ని అందిస్తుంది. రాజధాని అమరావతి అటు ఆరు జిల్లాలు..ఇటు ఆరు జిల్లాల మధ్యలో ఉంది. ఆరు ఎస్సీ నియోజకవర్గాల మధ్య ఉంది. ఒక వైపు 84 మంది ఎమ్మె ల్యేలు, మరో వైపు 74 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అటు 12 మంది, ఇటు 12 మంది ఎంపీలు ఉన్నారు. దూరం కూడా అటు 600 కిలోమీటర్లు..ఇటు 600 కిలోమీటర్లు. జనాభా ఒక వైపు 2.35 కోట్లు, ఇంకో వైపు 2.15 కోట్లు. అమరావతి కృష్ణా నది ఒడ్డున ఉంది. నీటికి కొరత లేదు. సమగ్రమైన ప్రణాళిక ఉంది. కాబట్టి కాలుష్యం ఉండదు.

**రాజధాని నిర్మాణంతో ఉద్యోగ, ఉపాధి కల్పన**

రాజధాని నిర్మాణం పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు బంగారు భవిష్యత్తు దొరుకుతుంది. అమరావతి నిర్మాణంతో 26 జిల్లాల అభివృద్ధికి అవసరమైన నిధుల ను సమకూర్చుకోవచ్చు. రాష్ట్ర యువతకు సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు, ఉపాధి అవ కాశాలు దొరుకుతాయి. ఇంట్లో ఉండే వర్క్ ఫ్రం హోం చేస్తూనే నెలకు లక్షల రూపా యల జీతం సంపాదించే అవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, కంపెనీలు, పరిశ్రమలు పెద్దఎత్తున వస్తాయి. దీంతో గ్రామీణ ప్రాంత యువత కూడా ఉద్యోగాలు చేసే పరిస్థితులు, తద్వారా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెరిగే పరిస్థితు లు వస్తాయి. రాష్ట్రంలో యువత, బాగుపడడం ఇష్టం లేని జగన్‌రెడ్డి అమరావతిపై అసత్య ప్రచారాలతో విరుచుకుపడుతున్నాడు. తాను ఒక్కడే బాగుపడాలనే స్వార్థపరుడు . తన దోపిడీ విధానాలతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న ఆయన, ఆ పార్టీ నేతలు పేదవాళ్లు బాగుపడటం ఇష్టం లేక అమరావతిపై విషప్రచారానికి పూనుకున్నారు.

**అమరావతి స్వయం సమృద్ధి ప్రాజెక్టు**

అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. రాజధాని కోసం సేకరించిన భూమిలో రైతులకు ప్లాట్లు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు, పార్కులకు పోను మిగిలిన భూమి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ముతోనే రాజధాని పూర్తయ్యేది. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరం 50కోట్లకు పైగా పెరిగి ఉండేది. పెరిగిన భూముల విలువ ప్రకారం ప్రభుత్వం ఆదీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బుని 175 నియోజకవర్గాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. అలాంటి గొప్ప రాజధానిపై వైసీపీ పేటిఎం బ్యాచ్‌తో పాటు పొరుగు రాష్ట్ర నాయకులు కూడా అబద్దపు ప్రచారాలు చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి రుణ సహాయం ఇవ్వడానికి వచ్చిన బ్యాంకులకు డబ్బులు ఇవ్వద్దని లేఖలు రాస్తూ ఇంకా దిగజారుతున్నాడు. అమరావతి పూర్తయితే పెట్టుబడులన్నీ ఏపీ వచ్చి ఇతర రాష్ట్రాల పెట్టుబడులు గణనీయంగా పడిపోతాయనే భయంతో ఇలాంటి విష ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి పెట్టే ప్రతి రూపాయిని తిరిగి ప్రజలపై భారాలు వేసి తిరిగి రాబడతారంటూ జగన్ రెడ్డి అండ్ కో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా కుట్రలు చేస్తున్నారు.

**భూములిచ్చిన రైతులపై విషప్రయోగం**

రాజధాని కోసం పోరాటం చేసిన రైతులపై కక్షపూరితంగా దాడులు, వేధింపులు, అక్రమ కేసులు బనాయించి జగన్మోహన్‌రెడ్డి తన రాక్షసత్వాన్ని ప్రదర్శించాడు. జగన్ రెడ్డి పాలనలో పోలీసు అధికారులు ఓ ప్రైవేటు సైన్యంలా పేట్రేగిపోయారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనా యించి వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి హింసించారంటే పోలీసులు ఏ పాత్ర పోషించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్ని నిర్బంధాల్లో సైతం 1631 రోజుల పాటు నిర్విరామంగా రాజధాని రైతులు పోరాటాలు చేశారు. ఈ సుదీర్ఘ పోరాటంలో 230కి పైగా రైతులు వేధింపులు తాళలేక ప్రాణాలొదిలారు. రైతుల ప్రాణత్యాగాలు.. పోరాటాలు..న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా అలా నిలబడింది.

**ప్రజారాజధానిపై జగన్‌రెడ్డి విధ్వంసం**

ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో ప్రజలను జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడు. జగన్‌రెడ్డి వికృత క్రీడకు మూడు రాజధానుల అంశం అడ్డం పడుతుం ది. ఏపీలో మూడు రాజధానులు పెడతామంటూ ప్రచారం చేసి అసెంబ్లీలో అడ్డగోలు తీర్మానాలతో హడావుడి చేసి శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లులు పాస్ చేయలేదనే నెపంతో చైర్మన్ షరాఫ్‌పై దాడి చేశారు. అమరావతిని పూర్తిగా చంపేయా లనే దుష్ట ఆలోచనలతో జగన్‌రెడ్డి అండ్ కో చేయని ప్రయత్నం లేదు. కానీ రాజధాని రైతుల త్యాగాలు ఫలించాయి.. ప్రజా వ్యతిరేక పాలనతో జగన్‌రెడ్డి పాపాలు పండాయి. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని ముఖంపై కొట్టినట్టు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. జగన్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించారు.

ప్రజారంజక ప్రభుత్వంగా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో నేడు రాష్ట్ర రాజధాని అమరావతి కొత్త చిగురులు తొడుగుతోంది. సైకో రెడ్డి పాలనలో అడవిలా మారిన అమరావతి నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా, పెట్టుబడిదా రులకు స్వర్గధామంలా మారుతోంది. 2014-19 మధ్య అమరావతి నిర్మాణం పనులు ఎక్కడ ఆగాయో..తిరిగి అదే దశలో ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా పునఃప్రారం భానికి సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచబ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులను ఒప్పించి తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగులు పెట్టబోతున్నాయి. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అమ రావతికి ఇప్పటివరకు రూ.65 వేల కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. దీంతో అమ రావతి ప్రాంతం సరికొత్త రూపు సంతరించుకోనుంది. రానున్న కాలంలో వైసీపీ రాక్షసు లు నాశనం చేసిన అమరావతి ప్రాంతం 175 నియోజకవర్గాల యువతకు, రాష్ట్ర ప్రజలకు వరం కానుంది. అభివృద్ధి, సంక్షేమం, విజనరీ పాలకుల చేతుల్లో అధి కారం ఉంటే పరిస్థితులు ఎలా ఉంటాయో అభివృద్ధి చెందిన ప్రస్తుత తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్-సైబరాబాద్ నగరాలు ఉదాహరణ అయితే... నేడు అమరా వతి రెండో ఉదాహరణగా నిలబోతుంది. అందుకే రాష్ట్ర ప్రజలు దగాకోరులను ఇంటికే పరిమితం చేయాలి..అభివృద్ధి ప్రదాతలకు అధికారాన్ని ఇవ్వాలి.

- సిరి కొడాలి, అనలిస్ట్

# ఐపీఎల్‌లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం : మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): ఐపీఎల్‌లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోనల్, రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ వందేళ్ల క్రితం పక్క జి ల్లాల వారితో పాటు జిల్లాలోని పేదలకు విద్యనందించిన చరిత్ర పూస పాటి అశోక్ గజపతిరాజు కుటుంబానిది అన్నారు. రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సౌకర్యాలు కల్పించిన ఘనత కూడా ఆ కుటుంబానిదేనన్నారు. మైదానం, క్రీడా సౌకర్యాలను వినియోగించుకుని ప్రతిభ గల క్రీడాకారులుగా తయారు కావాలన్నారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ... ఐదేళ్లల్లో క్రీడలను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. అందుకే ఈ మైదానానికి ఐదేళ్లు రాలేదన్నారు. కొండ వెలగాడలో రూ.50 లక్షలతో అంతర్జాతీయ సౌకర్యాలతో జిమ్ నిర్మిస్తే ఆ జిమ్‌లోని మెటీరియల్‌ను తీసుకువెళ్లిపోయారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమం త్రిగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యమిచ్చారన్నారు. ఎంపీ కలిశెట్టి అ ప్పలనాయుడు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం అను భవిస్తున్నామంటే అది అశోక్ గజపతిరాజు చలవేనన్నారు. చరిత్ర కలిగిన మైదానం విజ్జీ క్రీడామైదానమని దానిపేరు నిలబెట్టే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రాంబాబు, క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుని పురపాలక చైర్పర్సన్‌ను కైవసం చేసుకున్న టీడీపీ





అన్నవరం (చైతన్యరథం): కాకినాడ జిల్లాలోని తుని పురపాలక చైర్పర్సన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ కైవసం చేసుకుంది. చైర్పర్సన్ నార్ల భువనసుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 17 మంది కౌన్సిలర్లు చైర్పర్సన్, వైస్ చైర్మన్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఎన్నికకు వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వైకాపా కుయుక్తులు అధిగమించి చైర్మన్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది.

# లక్ష్యసాధనతోనే విజయం సాధ్యం : ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): లక్ష్యసాధన దిశగా యువత కష్టపడితే విజయం వరిస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో 3,264 మంది అభ్యర్థులు హాజరుకాగా, 762 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. వీరికి ఎమ్మెల్యే గొండు శంకర్ నియామక పత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కణిత శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధిసంస్థ అధికారి ఉరిటి సాయికుమార్, జిల్లా ఉపాధి అధికారిణి కె.సుధ, డీపీఆర్వో కె.బాలమాన్‌సింగ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దాసునాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాధవరపు వెంకటేష్, కూటమి నాయకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే పెద్దమార్కెట్ వద్ద వర్తక సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు.

## పద్మభూషణుడు మా బాలయ్య : ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ




గుంటూరు (చైతన్యరథం): భారతదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మభూషణ్ పురస్కారాన్ని నటసింహం నందమూరి బాలకృష్ణ సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అందుకోవడం అభిమానులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, మాకు ఎంతో కన్నుల పండుగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. ఈ మేరకు సోమవారం గుంటూరులోని మన్నవ మోహనకృష్ణ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి నందమూరి నటసింహానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... గత 50 ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సేవలు అందిస్తున్న మా బాలయ్య... సినీ రంగంతో పాటుగా రాజకీయ రంగం, సామాజిక సేవలలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా 'పద్మభూషణ్' పురస్కార గౌరవం లభించడం ఆనందంగా ఉందన్నారు. పద్నాలుగు సంవత్సరాల వయసులో 1974లో వచ్చిన 'తాతమ్మకల' అనే చిత్రంతో బాలయ్య సినీ రంగ ప్రవేశం జరిగిందని, సుదీర్ఘ కాలంగా కొనసాగుతు వస్తున్న తన సినీ జర్నీలో బాలయ్య పోషించని పాత్ర నటించని జోనర్ లేదన్నారు. సాంఘిక, ఫ్యాక్షన్, పౌరాణిక, జానపద, చారిత్రాత్మిక ఇలా అన్ని జోనర్స్ లోను నటిస్తు ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులని మెప్పిస్తు వస్తున్నారని అన్నారు. నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ రంగంపైనా, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా సేవా రంగంపై కూడా తనదైన ముద్ర వేశారని అన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకుంటున్న మా ముద్దుల బాలయ్య ఇలానే మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

# విశాఖ మేయర్‌గా టీడీపీ అభ్యర్థి పీలా శ్రీనివాసరావు ఎన్నిక



విశాఖపట్నం (చైతన్యరథం): గ్రేటర్ విశాఖపట్నం మేయర్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. మేయర్‌గా కూటమి అభ్యర్థి పీలా శ్రీనివాస్‌రావు ఎన్నికయ్యారు. మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు పేరును జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ ప్రతిపాదించగా.. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు. దీంతో మేయర్ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఇదిలా ఉండగా.. మేయర్ ఎన్నికను వైసీపీ బహిష్కరించింది. సోమవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కోరం కంటే ఎక్కువ మంది సభ్యులు హాజరయ్యారు. ఇక మేయర్ ఎన్నిక కోసం కూటమి టీడీపీ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు పేరును జనసేన, బీజేపీ, కూటమి కార్పొరేటర్లు బలపరిచారు. పోటీలో ఇంకెవరూ లేనందున మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ప్రకటించారు. పీలా శ్రీనివాసరావు మేయర్‌గా ఎన్నికైనట్లు ఎన్నిక ధృవపత్రాన్ని జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఆపై విశాఖ నూతన మేయర్‌గా పీలా శ్రీనివాసరావుతో ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ప్రమాణ ప్రమాణ స్వీకారం చేయించారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



కురుపాం (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ప్రభుత్వ సాయాన్ని రూ.10 వేలు నుంచి రూ.20 వేలుకు పెంచినట్లు తెలిపారు. గతంలో వృద్ధులకు పింఛన్ రూ.3వేలు నుంచి రూ.4వేలు పెంచినట్లు చెప్పారు. సమావేశంలో పాడి సుధ, పోటూరి శ్రీనివాస్, తులాల రవి, శొంఠ్యాన రమేష్ పాల్గొన్నారు.

# పాలకొండ మున్సిపాలిటీ టీడీపీ కైవసం

## : హర్షం వ్యక్తం చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పాలకొండ (చైతన్యరథం): మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం పాలకొండ మున్సిపాలిటీ టీడీపీ కైవసం కావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ చైర్మన్‌గా 2వ వార్డు కౌన్సిలర్ అకుల మల్లేశ్వరి ఎన్నిక శు భపరిణామన్నారు. పాలకొండను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**సాలూరు గ్రామదేవత పండగను విజయవంతం చేయండి : గుమ్మడి**

సాలూరు గ్రామదేవత శ్యామలాంబ అమ్మవారి పండగను విజయవంతంగా నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కోరారు. పట్టణంలో శ్యామలాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని, భక్తుల దర్శ నానికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఆమె వెంట ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్కేన అప్పారావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు(చిట్టి), కేతిరెడ్డి చంద్రశేఖర్‌తోపాటు పలువురు ఉన్నారు.

## వర్షాకాలం లోగా దమయపర్తి డ్రైన్ పనులు పూర్తి

### •పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): వచ్చే వర్షాకాలానికి ముందుగానే దమయపర్తి డ్రైన్ పనులు పూర్తిచేయాలనే లక్ష్యం పెట్టుకున్నామని.. ఆ దిశగా పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో కొత్త మంచినీటి చెరువు ప్రాంతంలో రూ.14 కోట్లతో జరుగుతున్న దమయపర్తి మురుగు డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత డ్రైనేజీ శాఖ అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా వర్షాకాలంలో 15 వార్డులకు ఎదురవుతున్న ముంపు సమస్యకు త్వరలో మోక్షం కలగబోతుందన్నారు. దమయపర్తి డ్రైన్ పనులు పూర్తయితే ఇక ముంపు సమస్య శాశ్వతంగా ఉండదన్నారు. ఈ పనులు చేపట్టేందుకు ఊబి ప్రదేశంలో చాలా కష్టమని ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో బ్రతిమలాడి పనులు ముందుకెళ్లేలా అది కూడా ఇరిగేషన్ పెద్ద వర్క్‌లు చేసే ఏజెన్సీలకు అప్పగించామని మంత్రి రామానాయుడు తెలిపారు. పనులు వేగవంతంగా జరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ డ్రైన్ వెంబడి నివాస గృహాలు ఉన్నందువలన రాకపోకలకు రహదారి నిర్మాణమును చేపడుతున్నట్లు మంత్రి రామానాయుడు చెప్పారు.

## ప్రధాని మోడీ సభను జయప్రదం చేయండి : తోట సీతారామలక్ష్మి




భీమవరం (చైతన్యరథం): ప్రధాని మోడీ ఏపీ పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ కోరారు. సోమవారం పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కలల రాజధాని అమరావతి నిర్మాణా శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వీరవాసరం మరియు భీమవరం మండలాలు భీమవరం పట్టణం నుండి బీజేపీ, జనసేన ఎన్డీఏ కూటమి నాయకుల సమన్వయంతో 2 వేల మందిని అమరావతి మోడీ మహాసభకు తరలి వెళ్లేలా కార్యచరణ రూపొందించాలని, ప్రతి 30 మంది ఓటర్లకు ఒక కుటుంబ సాధికార సభ్యుడు, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లను గ్రామ వార్డు పట్టణ మండల సంస్థగత కమిటీలను త్వరితగతంగా పూర్తి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మహాసభకు నియోజకవర్గంలోని 43 గ్రామాలు పట్టణంలోని 39 వార్డుల నుండి అత్యధికధికంగా జన సమీకరణ చేయాలని కోరారు.

## అమరావతి సభను విజయవంతం చేయండి



కొత్తపేట (చైతన్యరథం): మే 2వ తేదిన రాజధానిలో జరగనున్న అమరావతి పనుల పునరుద్ధరణ ప్రారంభ మరియు ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిమిత్తం దెందులూరు నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమితులైన ఎమ్మెల్యే సత్యానందరావు స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకరరావుతో కలసి ఆయన కార్యాలయంలో కూటమి నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.ఇందుకోసం తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.

## ముస్లింలకు హజ్ ఒక పవిత్రమైన తీర్థయాత్ర : ఆదిరెడ్డి

### •యాత్ర విజయవంతం అయ్యేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముస్లింలకు హజ్ ఒక పవిత్రమైన తీర్థయాత్రని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. హజ్ యాత్రకు ఎంపికైన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల హజ్ యాత్రితులకు వారికి గోదావరి హజ్ సొసైటీ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని బిలాల్ షాధీ ఖానాలో మెడికల్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై వారికి నోట్లో చుక్కల మందు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సౌదీ అరేబియాలోని పవిత్ర నగరమైన మక్కాను సందర్శించడానికి ప్రపంచంలోని నలుమూలల నుండి వెళతారన్నారని అన్నారు. పవిత్ర నగరమైన మక్కాలోని అల్లాష్ (కాబా) పవిత్ర తీర్థయాత్ర ఇస్లామిక్ క్యాలెండర్ పన్నెండవ-చివరి నెలలో (జిల్-హజ్) జరుగుతుందన్నారు. మన రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కూటమి ప్రభుత్వం కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. నోడల్ అధికారులను నియమించడం, స్పష్టమైన పికప్, డ్రాప్-ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల్కెన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సహాయ సేవలు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తోందన్నారు. హైదరాబాద్‌లోని ఎంబార్కేషన్ కేంద్రం సమీపంలో ఏపీ యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లను తెలంగాణ హజ్ కమిటీతో సమన్వయం ద్వారా చేయాలని, తగిన ప్రాంగణాలను కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పురుషులు, మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన-ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధ తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడానికి తెలుగు రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పని చేయనున్నాయన్నారు. ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

## అమరావతి పునః నిర్మాణ సభ విజయవంతం చేయండి: ఎమ్మెల్యే బోడె

పెనమలూరు (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన రాష్ట్ర కలల రాజధాని అమరావతి శంకుస్థాపన విచ్చేస్తున్నారని, మనం పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ నుండి సుమారుగా 30 వేల మంది తరలి వెళ్లి మన రాజధాని అమరావతి పునః ప్రారంభంలో భాగం కావాలని కోరారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి కష్టనష్టాల్లో మనం భాగమై ఉంటేనే ప్రజలు మనతో ఉంటారని స్పష్టంగా తెలియజేస్తున్న... డివిజన్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని ప్రజా సమస్యలపై కృషి చేయాలని బోడె కోరారు.



## అమరావతే రాష్ట్ర రాజధాని : మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి (చైతన్యరథం): గుంటూరు జిల్లా మంగళగిరి మండలం బేతపూడి గ్రామంలో రామాలయం సెంటర్ వద్ద రవి చెట్టు కింద జనసేన పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ మరియు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. రచ్చబండలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "జనసేన పార్టీ ఇప్పుడు ప్రశ్నించే పార్టీగా మాత్రమే కాకుండా సమస్యలను పరిష్కరించే స్థాయికి ఎదిగింది" అని పేర్కొన్నారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రైతులు చేసిన త్యాగాలే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అమరావతిని నిర్లక్ష్యం చేసి, మూడు రాజధానుల పేరుతో రైతులను మోసం చేసిందని, దాంతో రాష్ట్రం వెనుకబాటుకు నెట్టబడ్డదని మంత్రి ఆరోపించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణం ప్రణాళికబద్ధంగా చేపడుతున్నామని, సీఆర్‌డీఏ పరిధిలోని 29 గ్రామాల్లో రోడ్లు, భవనాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా జరుగుతున్న అమరావతి నిర్మాణానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పనులకు రాష్ట్ర వెనుకడుగు వేసింది.. రైతులను మోసం చేసిన గత ప్రభుత్వం.....అమరావతి రాజధాని లేకపోతే ప్రజలకు అడ్రస్ లేదు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగా చేసుకుంటామని స్పష్టం చేశారు. మే 2న అమరావతిలో జరుగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాల కళాశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం): మండలం పెద్దతురకపాలెం గ్రామంలో మైనారిటీ పాఠశాల మరియు కళాశాలల భవన నిర్మాణా పనులను నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో పాఠశాల మరియు కళాశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సంబంధిత మంత్రి ఫరూక్‌ని కలిసి పాఠశాల మరియు కళాశాలల గురించి వివరించడం జరిగింది. మంత్రి స్పందించి ఆగిపోయిన నిధులను మంజూరు చేయడం వలన పాఠశాల కళాశాలలో పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పాఠశాలకు కళాశాల వెళ్ళుటకు రోడ్లు పనులను పూర్తి చేసామని వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాల మరియు కళాశాలలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# గుంటూరు నగర మేయర్ పీఠం కూటమి కైవసం

## •నూతన మేయర్‌గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నేత కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది. నగర ప్రజలు ఎదురుచూస్తున్న ఉత్కంఠకు తెరపడింది. వైసీపీ మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు రాజీనామా చేయడంతో నూతన మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. కూటమి మేయర్ అభ్యర్థిగా టీడీపీ సీనియర్ నేత కోవెలమూడి రవీంద్ర (నాని)ని పార్టీ కొద్ది రోజుల క్రితమే ప్రకటించింది. అయితే వైసీపీ చివరిలో 30 డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డిని ప్రకటించడంతో ఎన్నికనివార్యమైంది. ఎన్నికల నిబంధనల మేరకు జరిగిన మేయర్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకుంది.

**ప్రశాంతంగా ఎన్నిక..**

గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. గుంటూరు నగర మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ ప్రకటించారు. వైసీపీ తరపున మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన అచ్చాల వెంకటరెడ్డికి 27 మంది మద్దతు తెలుపగా.. కూటమి అభ్యర్థి కొాములమూడి రవీంద్రకు 34 మంది మద్దతు తెలిపారు. వైసీపీ కార్పొరేటర్లు యాట్ల రవి, మర్రి అంజలి గైరహాజరయ్యారు. ఈ ఎన్నికలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్రకు మద్దతు తెలిపారు. కూటమి నేతలు ప్రకటించినట్లుగానే గుంటూరు మేయర్ స్థానాన్ని దక్కించుకొన్నారు. దీంతో గుంటూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద కూటమి నేతలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

**నగరాభివృద్ధికి కృషి: కోవెలమూడి రవీంద్ర**

గుంటూరు నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) తెలిపారు. ఎన్నికైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చదువు ద్వారానే వ్యక్తిగత అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం) : కేవలం చదువుకోవడం ద్వారానే వ్యక్తిగతంగా ఉన్నత స్థానాలకు చేరుకోవడంతోపాటు సామాజికంగానూ తగిన గుర్తింపు తెచ్చుకోవచ్చని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఉద్బోధించారు. హనుమాన్ జంక్షన్లోని శ్రీచైతన్య పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన కె. చరణ్ (ప్రథమ స్థానం),జి. రామ్ చరణ్ (ద్వితీయ స్థానం)లో, డి.ధీరజ్ కుమార్, టి.పూజలు (తృతీయ స్థానం)లో నిలిచారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను కలవగా విద్యార్థులను అభినందించిన అయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. చదువు మనిషి జీవిత గమనాన్ని మార్చేస్తుందని, బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# మే 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలి

## •టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కూటమి నేతలు సమీక్ష సమావేశం



మంగళగిరి (చైతన్యరథం): అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, ఆ పర్యటనను కూటమి నాయకులు విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. జనసమీకరణ, వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గతంలో మోదీ పర్యటనలకు మించి విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ పర్యనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మే 2న రాజధాని అమరావతిలో లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు ప్రధాని మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిందన్నారు.

ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ... అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. దేశమంతా గుర్తించేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. 175 నియోజకవర్గాలకు ఉద్యోగ కల్పవల్లిగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైందని, జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్డబ్ల్యూ నుంచి రూ.5వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు కల్పించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి

చీరాల (చైతన్యరథం): నియోజవర్గ కూటమి పార్టీల విస్తృత స్థాయి సమావేశం పేరాల గోలి సదాశివుడు కళ్యాణమండపం నందు సోమవారం నిర్వహించారు. మే 2 తారీఖున అమరావతి రాజధాని పనులు పనఃనిర్మాణం శంకుస్థాపనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని అన్నారు. చీరాల నియోజకవర్గ నుండి పెద్ద సంఖ్యలో అమరావతి సభకు హాజరైలా చూడాలని నియోజకవర్గ శ్రేణులకు ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య పిలుపునిచ్చారు.



# దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఏపి డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ పాలసీ తయారు చేస్తాం : ఎంపి కేశినేని శివనాథ్

## •విజయవాడలో మీట్ విత్ స్టేక్ హెూల్డర్స్ సెమినార్




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని డిపెన్స్ అండ్ ఏరోస్పేస్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక. ఆ విధంగా పాలసీ రూపకల్పనే చేసేందుక అధ్యయం చేస్తున్నామని, ఢిపెన్స్ అండ్ ఏరోస్పెస్ పరిశ్రమలు ఏపీకి తీసుకొచ్చి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్‌ల రూపకల్పన కోసం సోమవారం హెూటల్ వివాంత సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహదారుడు డాక్టర్ జి.సతీశ్‌రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్, ఐ అండ్ సి అండ్ ఎఫ్.పి సెక్రటరీ ఎన్.యువరాజ్ ఐ.ఎ.ఎస్ అధికారి, ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎమ్.అభిషిక్త్ కిషోర్ ఐ.ఎ.ఎస్ అధికారి, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ పారిశ్రామిక రంగంలో దేశంలోనే అగ్రగామి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో భాగంగానే ఏపీలో ఏర్పాటు కాబోయే డిపెన్స్ పరిశ్రమలు దేశంలోనే ముందు వుండే విధంగా డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ రూపకల్పన అత్యుత్తమ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మనకు వున్న సముద్ర తీరం బాగా ఉపయోగపడుతుంది. ఏపీలో వున్న సముద్రతీర ప్రాంతాలు బాగా ఉపయోగడపతాయన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు రోడ్డు,రైలు, విమాన మార్గాలతోపాటు జలరవాణాకు అనుకూలంగా వుంటుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలోనే వంద శాతం రక్షణ రంగ ఉత్పత్తులు తయారికీ ప్రణాళిక సిద్దం చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో 61 శాతం మాత్రమే డిఫెన్స్ అండ్ ఏరో స్పెస్ ఉత్పత్తుల తయారీ అవుతున్నాయి. మిగిలిన 40 శాతం పరిశ్రమలను వృద్ది చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# మా నియోజకవర్గంలో కొత్త యూపీహెచ్‌సీలు నిర్మించాలి

## ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో వైద్య మౌలిక సదుపాయాలను పెంచి, కొత్త యూపీహెచ్‌సీలు నిర్మించి, శిథిలావస్థలో ఉన్న వాటికి మరమ్మత్తులు నిర్వహించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కోరారు. సోమవారం వెలగపూడిలోని సచివాలయంలో మంత్రి అందుబాటులో లేక పోవటంతో ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన మొగిలి నాగేశ్వరరావు, తొట్టెంపూడి గ్రామానికి చెందిన తాడిబోయిన నాగరాజు, మోదుకూరు గ్రామానికి చెందిన దామర్ల వీరాంజనేయులు, యడ్లపల్లి గ్రామానికి చెందిన షేక్ సర్తాజున్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్‌ని నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో రూ. 2,24,667 మంజూరు చేశారు. ఆ మొత్తాన్ని వారివారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో సోమవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అందజేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- మన్నేటిగుంటలో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ**

**- భూమిపూజలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి**

**- సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం**

**- చుట్టుపక్కల ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం**

ఉలవపాడు, (చైతన్యరథం): మండలంలోని మన్నేటికోట పంచాయతీలో సోమవారం 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులతో మాట్లాడారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో మన్నేటికోట పరిసర ప్రాంతాల్లో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తవన్నారు. అధికారంలోనికి వచ్చిన పది నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. సాంప్రదాయ విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఇంట్లో సోలార్ పవర్ వినియోగించి పెంచాలన్న ఉద్దేశంతో కేంద్రం పీఎం సూర్యఘర్ పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఇందులో ఎస్సి, ఎస్టీలకు సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు.బీసీలకు కేంద్ర ప్రభుత్వం యిచ్చే 60 వేల సబ్సిడీతో పాటు రాష్ట్రం మరో 20 వేలు ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట ప్రభత్వాలు యిచ్చే సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని ప్రజలు సోలార్ విద్యుత్ వినియోగం వైపు మొగ్గు చూపాలన్నారు. త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భూమిపూజ అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న నాలుగు గ్రామాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. గత ప్రభుత్వం అనేక తప్పులు చేసిందని, వాటికి త్వరలోనే తగిన శాస్తి తప్పదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని వెల్లడించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో 4 సబ్ స్టేషన్ కు అనుమతులు లభించాయని, వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మిగిలిన 3 సబ్ స్టేషన్ లో కూడా త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ రైతులు మామిడి, సపోటా తోటలపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వారికి గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్నారని, ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో శ్రీపూజ, తదితరులు పాల్గొన్నారు.





## అమరావతి పునర్నిర్మాణాన్ని విజయవంతం చేద్దాం

### యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్సన్‌బాబు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మే 2న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టీడీపీ కూటమి నాయకులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో పాల్గొని అమరావతికి మద్దతుగా నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### అద్దంకి టీడీపీ ఇన్చార్జి గోనుగుంట్ల పిలుపు

అద్దంకి, (చైతన్యరథం): వచ్చేనెల 2 వ తేదీన అమరావతిలో జరిగే ప్రధాని మోదీ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అద్దంకి నియోజకవర్గంలో జరిగిన డ్వాక్రా మహిళలు, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఎమ్మార్వో, ఎంపీడీఓ, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, వాసిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్నమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి

### కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావు పిలుపు



కనిగిరి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చేనెల 2న అమరావతి నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా భారీ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలనీ కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావు కోరారు. సోమవారం కనిగిరి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగోడు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోదీ సభను కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. ఇందుకోసం కనిగిరి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ప్రజలు అమరావతిలో జరుగనున్న సభకు తరలివెళ్ళేలా కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా తీసుకొని ప్రజలను చైతన్యపరిచి, సభ విజయాన్ని సాధించేందుకు తమ వంతు బాధ్యత నిర్వహించాలన్నారు.

## ఇంటింటికీ కుళాయితో తాగునీటి సమస్యకు పరిష్కారం

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): మండలంలోని తానం చింతల, చలివేంద్రం, ఎర్ర ఓబునపల్లి గ్రామం లోని అగ్నిపురి కాలనీలలో సోమవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జల జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ మంచినీటి కుళాయిల స్కీముకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మనం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కృషితో ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేయడమే మన కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే సాగర్ నీటితో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపామని, అలా వీలుపడనిచోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పశువులకు కూడా తాగునీరు అందే విధంగా చెరువులలో నీరు నింపగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సానే సుబ్బయ్య, తనంచింతల గ్రామ, చలివేంద్రం గ్రామ, ఎర్రఓబనపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే కందుల సతీమణి పుట్టిన రోజున అన్నదానం

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం పట్టణంలోని అనాధలు, వృద్ధులు, నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించారు.



## మురికికాల్వల్లో పూడిక తొలగింపు

### టీడీపీ నేత డాక్టర్ గణేష్ కుమార్



నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆదేశాల మేరకు స్థానిక జెండా వీధి సెంటర్ చెట్టు దగ్గర, ప్రధాన రహదారి మధ్యలో ఉన్న డ్రైనేజీ పూడుకుపోయిన పరిస్థితి రెండేళ్లు నుంచి ఉందని స్థానికులు డివిజన్ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్‌కుమార్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. దీంతో పూడిపోయిన ఆ డ్రైనేజీలను శుభ్రం చేయించేలా వెంటనే చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు ఫిర్యాదు మేరకు అలాగే ఇంటి ముందు సైడ్ కాలవలు పూర్తి బ్లాక్ అయ్యి , డోర్ టు డోర్ చెత్త సేకరణ తీవ్ర ఇబ్బందుల చూసి తక్షణమే చర్యలు చేపట్టారు. డాక్టర్ గణేష్ కుమార్, మున్సిపాలిటీ శానిటరీ అధికారి మోసెస్, ప్రవీణ్ విజయ్ శేఖర్ మున్సిపల్ సిబ్బందితో ఆ డ్రైనేజీల్లో పూడికతీత పనులు సోమవారం దగ్గరుండి తొలగించారు. రెండేళ్లుగా పూడికతీత పనులు జరగలేదని 43 , 47 డివిజన్ల మధ్యలో ఉన్నందున.. రెండేళ్లుగా పట్టించుకునే దాఖలాలు లేవని మమ్మల్ని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారని, ఈరోజు మీరు ఫిర్యాదు చేసిన వెంటనే తక్షణమే చర్యలు తీసుకొని ఈ సమస్యను పరిష్కరించడం తమకు ఎంతో ఆనందంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావకు, రాష్ట్ర మంత్రివర్యులు పొంగురునారాయణకు, 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులపై ఎలుకల దాడి దారుణం

## బాధ్యులపై చర్యలుతప్పవు, కేఎస్ఎన్ కళాశాల ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటనపై విచారణ జరుగుతోందని ఇందులో బాధ్యులపై తప్పకుండా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతిగృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్‌లో 20 మంది వరకు ఉన్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించమని 2014 నుంచి 19 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటినీ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పీఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం భాష, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, జనసేన నగర కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టీడీపీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణస్వామి, జస్వంత్ వ్యాస్, సికిందర్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### కుప్పం పురపాలక పీఠం టీడీపీ కైవశం

కుప్పం, (చైతన్యరథం): ఉత్కంఠ భరితంగా సోమవారం జరిగిన కుప్పం మునిసిపల్ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి సెల్వరాజ్ ఎన్నికయ్యారు. టీడీపీ అభ్యర్థికి 15 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థికి 9 ఓట్లు వచ్చాయి. దీనితో టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొత్త చైర్మన్ సెల్వరాజ్ స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.





### సమస్యల పరిష్కారానికి కృషి

#### కూరగాయల వ్యాపారులకు టీడీపీ నేత భూపేష్ హామీ

జమ్మలమడుగు, (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ వ్యాపారులు సమస్యలను భూపేష్ సుబ్బరామిరెడ్డి దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీడీపీ కౌన్సిలర్ మృతికి ఎమ్మెల్యే పుట్టా నివాళి

మైదుకూరు, (చైతన్యరథం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మైదుకూరు మున్సిపాలిటీ 5వ వార్డు టీడీపీ కౌన్సిలర్ ఖాదర్ బాషా ఇంటికి మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులతో కలిసి ఖాదర్ బాషా చిత్ర పటానికి నివాళులు అర్పించారు.



### సీఎం చంద్రబాబుకు క్రిస్టియన్ నేతల కృతజ్ఞతలు

జమ్మలమడుగు, (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీఎం చర్చిలో పాస్టర్లకు గౌరవ వేతనం మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు టీడీపీ క్రిస్టియన్ సెల్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పాస్టర్లతో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు స్వామి దాసు రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి సేవకులు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# అన్నదాతలకు అనునిత్యం అందుబాటులో ఉంటా

## సకాలంలో రుణాలు మంజూరు చేసి ఆదుకుంటా, పదవీ బాధ్యతలు అప్పగించి చంద్రబాబుకు కృతజ్ఞతలు
## కడప డీసీసీ బ్యాంక్ కొత్త చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేల్, చైతన్యరథం): కడప జిల్లాలోని రైతులందరికీ అందుబాటులో ఉంటానని కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కొత్త చైర్మన్ మంచూరు సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సేవలను గుర్తించి డీసీసీబీ చైర్మన్‌గా అన్నదాతలకు సేవలందించే బాధ్యత అప్పగించినందుకు ఆయన నమ్మకం మేరకు అంకితభావంతో పని చేస్తానని కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో



పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు, కార్యకర్తలకు మరోసారి బలమైన సంకేతాలు పంపారని రెడ్డి కొనియాడారు. అధినేత గుర్తించడానికి పదవి దక్కడానికి సహకరించిన బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా అభివాదాలు తెలిపారు.

# పిడుగుపాటు మృతుల కుటుంబానికి అండగా ఉంటాం

## పరామర్శించిన టీడీపీ నేతల హామీ

మంత్రాలయం, (చైతన్యరథం): పిడుగుపాటుతో మృతి చెందిన వారికి మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరుడు ఎన్ రామకృష్ణారెడ్డి, తెలుగు యువత సురేష్ నాయుడు నివాళులు అర్పించారు. మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. కౌతాళం మండలం, కాత్రికి గ్రామంలో చోటు చేసుకున్న విషాద ఘటన మనందరిని కలిచివేసింది. క్రికెట్ ఆడుతున్న సమయంలో ఆకస్మాత్తుగా ఉరుములతో కూడిన వర్షం రావడంతో పక్కనే ఉన్న చెట్టు కింద వెళ్లి ఉండడంతో పిడుగు పడిన ఘటనలో ఇద్దరు యువకులు తెలుగు అశోక్, తలారి బాలయ్య మృతి చెందారు. సోమవారం గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు తెలిపారు. శోకసంద్రమూలో ఉన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టసమయంలో తోడుగా ఉంటామని తెలియజేశారు. మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రన్న, ఈరన్న, మారెప్ప, బసవ,అయ్యప్ప, దేవ, బసవరాజు, లక్కే గోవిందు, గిరి, ముకన్న,కృష్ణ, రోహిత్ చూడి మొదలగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.



### అమరావతిలో మోడీ సభకు తరలిరండి

దర్శి, (చైతన్యరథం): తన నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీ కార్యకర్తల సమావేశంలో మోడీ సభకు దర్శి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజానీకం హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ టీడీపీ నాయకురాలు శోభరాణి, తాళ్లూరు మండల టీడీపీఅధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, దొనకొండ మండల టీడీపీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, జనసేన దర్శి మండల అధ్యక్షులు పువ్వాల పాపారావు, దర్శి మండల నాయకులు సానే సుబ్బయ్య, దర్శి పట్టణ టిడిపి, జనసేన అధ్యక్షులు వాసు, కొండయ్య నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జీలు, నీటిసంగం అధ్యక్షులు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

## బీబీసీ కథనంపై భారత్ అభ్యంతరం




న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం ఉగ్రదాడిపై బీబీసీ ప్రసారం చేసిన ఒక వార్తా కథనంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే ఆ వార్తా సంస్థకు సోమవారం ఒక లేఖ రాసింది పహల్గాం దాడి నేపథ్యంలో భారతీయుల వీసాలను పాకిస్థాన్ రద్దు చేసిందంటూ బీబీసీ ఇటీవల ఒక కథనాన్ని ప్రచురించింది. అందులో ఉగ్ర దాడిని 'మిలిటెంట్ దాడి'గా పేర్కొంది. ఉగ్రవాదులను మిలిటెంట్లుగా సంబోధిస్తూ దాడి తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ కాగా.. పలువురు యూజర్లు ఆ వార్తా సంస్థపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ క్రమంలో పహల్గాం దాడిపై బీబీసీ కవరేజీని భారత విదేశీ వ్యవహారాల శాఖ తప్పుబట్టి, అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు బీబీసీకి ఓ లేఖ రాసింది. అందులో మన దేశం తరపున బలమైన వాదనను బీబీసీ వార్తా సంస్థ హెడ్ జాకీ మార్టిన్‌కు వివరించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అంతేకాక ఇక నుంచి ఈ దాడిపై బీబీసీ కవరేజీని నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. దేశ ప్రజల భావోద్వేగాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని బీబీసీకి తెలియజేసింది. ఏదేమైనా జాతీయ భద్రత, ప్రజల భావోద్వేగాలను గౌరవించే విధంగా రిపోర్టింగ్ చేయడం కూడా మీడియా బాధ్యతలో భాగమని గుర్తుంచుకోవాలి. బీబీసీ వంటి సంస్థలు భారతదేశంలో పనిచేస్తున్నప్పుడు దేశంలోని సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులను కూడా అర్థం చేసుకోవాలి.

## నౌకాదళం చేతికి రాఫెల్ జెట్లు



న్యూఢిల్లీ: భారత నౌకాదళం చేతికి అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు అందనున్నాయి. 26 రఫేల్ ఎం (మెరైన్) శ్రేణి విమానాలు కొనుగోలు చేసేందుకు వీలుగా భారత్ సోమవారం ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకొంది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. డీల్ విలువ రూ.63 వేల కోట్లు, ఇది పూర్తిగా ప్రభుత్వం నుంచి ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందం. వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా.. నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు. ఈ మొత్తం డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా. ప్రపంచంలో నౌకాదళాలు వినియోగించే అత్యాధునిక ఫైటర్ జట్లల్లో ఒకటిగా రఫేల్ ఎంను పరిగణిస్తారు. దీనిలో శాఫ్రన్ గ్రూప్ తయారు చేసిన ప్రత్యేకమైన రీఎన్ఫోర్స్డ్ ల్యాండింగ్ గేర్స్ వాడారు. ఇది విమానవాహక నౌకలపై దిగడానికి చాలా ఉపయోగపడుతుంది. ఈ విమానాల రెక్కలను మడత పెట్టే సౌకర్యం కూడా ఉంది. ఈ విమానాలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై భారత్ మోహరించనుంది. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానాలను ఇవి భర్తీ చేయనున్నాయి. ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటంతో రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుంది. బడ్డీ-బడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుంది. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్లో ఇంధనం నింపడాన్ని ఇలా అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.

# ప్రధానితో రక్షణ మంత్రి భేటీ

**- పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాలపై చర్చ**



న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది.

పహల్గాం దాడి నేపథ్యంలో భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఆ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలను ప్రధానికి రక్షణ మంత్రి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ కూడా పాల్గొన్నారు.

**రక్షణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ భేటీ**

పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు.

ఇలాఉంటే ఉగ్రదాడి తర్వాత కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనుక భద్రతా వైఫల్యం ఉందని, దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని విపక్షాలు వ్యాఖ్యానించాయి. దాడి జరిగిన సమయంలో భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడున్నాయి.. అని పలు నేతలు ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వం తరపు నుంచి ఓ కేంద్రమంత్రి బదులిస్తూ... సాధారణంగా జూన్ నుంచి ప్రారంభమయ్యే అమర్నాథ్ యాత్ర వరకు ఈ లోయ వద్దకు పర్యాటకులు వెళ్లకుండా ఆంక్షలు అమల్లో ఉంటాయి. కానీ, ఈసారి భద్రతా ఏజెన్సీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే స్థానిక అధికారులు బైసరన్‌కు పర్యాటకులను అనుమతించారని పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ స్పందన పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. వేల మంది టూరిస్టులు అక్కడకు వెళ్తుంటే.. ప్రభుత్వానికి తెలియకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి.

# దొరికినట్లే దొరికి..!

**నాలుగుసార్లు పహల్గాం ఉగ్రవాదుల లోకేషన్ ట్రాక్ చేసిన భద్రతా దళాలు**



శ్రీనగర్: పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు.. భద్రతా దళాలకు చిక్కినట్లే చిక్కి తప్పించుకుంటున్నారు. పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట తీవ్రస్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించు కొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కాశ్మీర్‌లోని అడవుల్లో భద్రతా దళాలు పలు సందర్భాల్లో ఉగ్రవాదులకు అత్యంత దగ్గరగా వచ్చాయని తెలుస్తోంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌తో ఎప్పటికప్పుడు ఉగ్రవాదుల లొకేషన్లను గుర్తిస్తున్నారు. దీనిపై సైనికాధికారి ఒకరు మాట్లాడుతూ ఎలుకా, పిల్లి ఆటలా సాగుతోంది.. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించు కొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత దట్టంగా ఉన్నాయి. పైగా నిటారుగా ఉండే కొండలు. లోకేషన్ గుర్తించి అక్కడికి చేరుకునేలోగా అడవులు, కొండల్లోకి తప్పించుకుంటున్నారు. ఏదేమైనా వారు తప్పించుకోలేరు. అతి త్వరలోనే పట్టుకొని తీరతామని స్పష్టం చేశారు.

**వారి లోకేషన్లు ఇలా...**

ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహసీ్ల్ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు దట్టమైన అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్ లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడించారు.

ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో భద్రతా దళాలకు సమాచారం వస్తుంది. కానీ ఈ సారి ఉగ్రవాదులు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకాశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి.

# పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దు

**పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ నేతలకు అధిష్టానం ఆదేశాలు - వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో వివాదాస్పదం అవుతుండటం, ప్రజల్లో విమర్శలు రావడంతో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇష్టమొచ్చినట్లుగా వ్యాఖ్యలు చేస్తున్న నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ నేతలు గీత దాటొద్దని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశించారు. పార్టీ అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశ ప్రతిష్ఠకు వ్యతిరేకంగా ఎవరూ ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారికంగా పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. పహల్గాం ఉగ్రదాడి దేశ ఐక్యత, సమగ్రతపై జరిగిన ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి అభిప్రాయాలు వారు బాహాటంగా చెప్పకూడదని ఆదేశించింది.



పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కోరారు. ఈ వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే..పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ఉగ్రదాడితో తనకు సంబంధం లేదని పాకిస్థాన్ చెబుతున్నా సింధూ జలాలను ఆపివేయడం సమంజసం కాదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సైఫుద్దీన్ సోజ్ ఇటీవల వ్యాఖ్యానించారు. పాకిస్తాన్లో తాగునీటి అవసరాలకు, వ్యవసాయానికి నీరు చాలా ముఖ్యమని.. సింధూ జలాలను పాక్‌కు మళ్లించకపోతే పంజాబ్, జమ్మూకశ్మీర్ పూర్తిగా మునిగిపోతాయని ఆయన అన్నారు.

పహల్గాం దాడి అనంతరం పాక్‌పై భారత ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలను కొందరు కాంగ్రెస్ నేతలు తప్పుబట్టడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత్‌ను కించపరిచేలా అనేక మంది కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పాకిస్తాన్ దేశ మీడియాలో విస్తృతంగా ప్రసారం చేస్తోందని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. శత్రువుల ముందు దేశాన్ని తక్కువ చేసేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేత రాహుల్ గాంధీ సొంత పార్టీ నేతలను నియంత్రించలేరా? అని ప్రశ్నించారు. ఉగ్రదాడి తర్వాత ప్రపంచం మొత్తం భారత్‌కు మద్దతుగా నిలిచిందని.. కానీ మనలో ఉన్నవారే మనకు వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. జాతీయ ఐక్యతపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న మాటలన్నీ బూటకమేనా అని నిలదీశారు. పహల్గాం ఉగ్రదాడి సమయంలో ఉగ్రవాదులు ప్రజలను చంపే ముందు వారి మతం గురించి అడిగి ఉండరని కాంగ్రెస్ కర్ణాటక మంత్రి ఆర్బీ తిమ్మాపూర్ అనడం సిగ్గుచేటని రవిశంకర్ విమర్శించారు.

# ఆయన ఫోన్ చేశారు.. సారీ, ఈయన చేయలేదు!

### - అమెరికా-చైనాల మధ్య టారిఫ్‌ల డ్రామా




ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తులైన అమెరికా, చైనా మధ్య పరస్పర టారిఫ్‌తో వాణిజ్య యుద్ధం రాజుకుంది. సుంకాల విషయంలో రెండు దేశాలూ తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరించాయి. ఈ పరిణామాలవేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జిన్‌పింగ్ తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. అయితే, దీన్ని చైనా తోసిపుచ్చింది. ఇటీవలి కాలంలో వారిమధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని తేల్చిచెప్పింది. చైనా అధినేత తన స్నేహితుడంటూ పలుమార్లు వ్యాఖ్యానించిన ట్రంప్.. గతవారం టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జిన్‌పింగ్ గురించి ప్రస్తావించారు. "ఆయన (జిన్‌పింగ్) ఫోన్ చేశారు. అయితే, దీన్ని ఆయన బలహీనతగా నేను చూడట్లేదు. దానిపై నేను స్పందించాలనుకోవడం లేదు కూడా..! మేమిద్దరం చాలాసార్లు మాట్లాడుకున్నాం" అని తెలిపారు. అయితే, జిన్‌పింగ్ ఎప్పుడు మాట్లాడారు..? దేని గురించి చర్చించారన్న విషయాలను మాత్రం అమెరికా అధ్యక్షుడు వెల్లడించలేదు.

ఈ వ్యాఖ్యలపై చైనా విదేశాంగశాఖ అధికారి ప్రతినిధి గుయో జియాకున్ తాజాగా స్పందించారు. "మాకు తెలిసినంత వరకు.. ఈ మధ్యకాలంలో అమెరికా-చైనా దేశాధినేతలిద్దరూ ఫోన్‌లో మాట్లాడుకోలేదు. అంతేగాక.. టారిఫ్‌ల అంశంపై ఇరు దేశాల మధ్య ఎలాంటి చర్చలుగానీ, సంప్రదింపులుగానీ జరగడం లేదు" అని జియాకున్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చైనాపై టారిఫ్‌ల కొరడా విసురుతున్న ట్రంప్.. బీజింగ్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాన్ని 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై 125శాతం టారిఫ్‌లు ప్రకటించింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# దౌత్య పరిష్కారం వెతకండి

### పాక్ ప్రధానికి సోదరుడు నవాజ్ షరీఫ్ సూచన



పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ పరిస్థితులను దౌత్యమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. "రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్యమార్గాలను వినియోగించుకోవాలి" అని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరిమధ్య సమావేశం జరిగింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 20మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతోపాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. ఈ దాడి తర్వాత పాక్ నేతలు ప్రేలాపనలు చేస్తున్నారు. భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. "మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరు. వీటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడింది. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారు. వాటిని ఎలా కాపాడుకోవాలో మనకు తెలుసు" అని పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో నవాజ్ స్పందన వచ్చింది.

## అధికారంలోకి వస్తే..

# భారత్‌తో మైత్రి పునరుద్ధరణ

### - కెనడా ప్రధాని మార్క్ కార్నీ



ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. నేడు కెనడా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగుకు ముందు మార్క్ కార్నీ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. భారత్‌లో సత్సంబంధాలు కొనసాగించడం తమకు చాలా ముఖ్యమని.. తాము అధికారంలోకి వస్తే న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపరుచుకుంటామని వ్యాఖ్యానించారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగిఉంటారన్నారు. భారత్‌తో సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునర్నిర్మితమవుతున్న సమయంలో భారత్, కెనడావంటి దేశాలు భాగస్వామ్య ఆర్థికవ్యవస్థను నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని తాను నమ్ముతున్నానని మార్క్ కార్నీ వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రపంచ దేశాలపై అగ్రదేశం చేస్తున్న వాణిజ్యయుద్ధం దీనికి అవకాశం కల్పిస్తుందన్నారు. నేడు జరగనున్న ఫెడరల్ ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. తాము అధికారం చేపట్టగానే న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉందొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**నేడే కెనడా ఎన్నికలు..**

నేడు కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. నెలరోజుల క్రితం ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ కంటే చాలా వెనకబడిపోయిన లిబరల్స్ ఎన్నికలకు ముందు తిరిగి పుంజుకోవడంతో ఆ పార్టీ మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ పేర్కొంటున్నాయి. అయితే ట్రూడో నిష్క్రమణ తర్వాత లిబరల్ పార్టీ తిరిగి పుంజుకున్నట్లు వెల్లడించాయి. ఇటీవల విడుదలైన పలు ఎలక్షన్ పోల్సులో లిబరల్స్‌కు 43.7 శాతం ప్రజా మద్దతు లభించగా.. కన్జర్వేటివ్‌లకు 36.3 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడించాయి. ఇప్పటివరకు ఈ మద్దతు ఇలాగే ఉంటే 343 మంది సభ్యులున్న కెనడియన్ పార్లమెంట్లో లిబరల్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశాయి.

## ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ

### రష్యా విక్టరీ డే సందర్భంగా నిర్ణయం



ఉక్రెయిన్‌లో రష్యా తాత్కాలిక కాల్పుల విరమణను ప్రకటించింది. విక్టరీ డే నేపథ్యంలో వచ్చే నెల 8నుంచి 10వ తేదీవరకు పూర్తిస్థాయి కాల్పుల విరమణ పాటిస్తామని క్రెమ్లిన్ ప్రకటించింది. మానవతా దృక్పథంతో దేశాధ్యక్షుడు పుతిన్ ఈమేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నవేళ ఈ ప్రకటన వెలువడింది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా రష్యా ప్రభుత్వం ఏటా మే 9న విక్టరీ డే వేడుకలు నిర్వహిస్తుంది.

## ఐదేళ్లలో బెస్ట్ సర్జన్లు రోబోలే

### ఎలాన్ మస్క్ అంచనా



కృత్రిమ మేధ కారణంగా ఉద్యోగాలు పోయే ప్రమాదముందని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లలో రోబోలు వైద్యులను అధిగమించి.. బెస్ట్ సర్జన్లుగా మారతాయని అంచనా వేశారు. ప్రస్తుతం తన న్యూరాలింక్ కంపెనీలో మానవ మెదడులో కంప్యూటర్ ఎలక్ట్రోడ్లను అమర్చే పని రోబోతోనే నిర్వహిస్తున్నామని స్పేస్ ఎక్స్ అధినేత వెల్లడించారు. సామాన్యంగా మానవులకు కష్టమైన ఈ పనిని రోబో వేగంగా, కచ్చితంగా చేస్తోందన్నారు. భవిష్యత్తులో జరిగే శస్త్రచికిత్సల్లో ఆధునిక సాంకేతికతతో రూపొందించిన రోబోల వాడకం అధికమవుతుందని మస్క్ అంచనా వేస్తున్నారు. దీనివల్ల సర్జన్ల ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మస్క్ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ.. ప్రస్తుతం శస్త్ర చికిత్సల కోసం ఉపయోగించే సర్జికల్ రోబోలు స్వయంగా పని చేయలేవని.. వాటిని మానవ సర్జన్లు నియంత్రిస్తారని అన్నారు. భవిష్యత్తులో ఎంతటి సాంకేతికత వచ్చినప్పటికీ మానవుల ప్రమేయం లేకుండా యంత్రాలు అన్ని పనులు చేయలేవన్నారు. మస్క్ అంచనా నిజం కావాలంటే చాలాకాలం పడుతుందని.. ఐదేళ్లలో మాత్రం సాధ్యంకాదని రాసుకొచ్చారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. ఒకవైపు అధిక జనాభా కావాలని కోరుతూ.. మరోవైపు ప్రతిఒక్క ఉద్యోగాలను రోబోలతో భర్తీ చేయాలని చూడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెన్నెముక, మెదడు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయంగా ఉండేలా న్యూరాలింక్ సంస్థ మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చే ప్రయోగాలు చేస్తుంటుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ముగ్గురు వ్యక్తులకు మెదళ్లలో ఎలక్ట్రానిక్ చిప్‌లను అమర్చింది. తమ ప్రయోగాలతో భవిష్యత్తులో డిజిటల్ ఇంటెలిజెన్స్ పోటీ పడగలిగే సామర్థ్యం మనిషికి వస్తుందని న్యూరాలింక్ సీఈఓ మస్క్ గతంలో అన్నారు.

### యెమెన్ జైలుపై

## అమెరికా వైమానికి దాడి.. 30మంది మృతి

యెమెన్‌లోని హౌతీ రెబల్స్‌పై అమెరికా భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో తాజాగా యెమెన్‌లోని ఒక జైలుపై అగ్రరాజ్యం జరిపిన వైమానిక దాడుల్లో 30మంది చనిపోయారని హౌతీలు పేర్కొన్నారు. యెమెన్‌లో సాదా గవర్నరేట్‌లో అమెరికా వైమానిక దాడులు చేసిందని హౌతీలు తెలిపారు. ఆఫ్రికన్ వలసదారులు ఉన్న జైలుపై దాడి జరిగిందన్నారు. ఇందులో 30మంది మరణించారని వెల్లడించారు. ఈ జైలులో 100 మంది ఖైదీలున్నట్లు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, తాజా దాడిని గురించి అగ్రరాజ్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా.. యెమెన్ రాజధాని సనాలోనూ వైమానిక దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.




# కుర్రాడు కొట్టేశాడు!

## సిక్సర పిడుగల్లే చెలరేగిన వైభవ్ సూర్యవంశీ

- ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన సెంచరీ
- గుజరాత్‌పై రాజస్థాన్ అద్భుత విజయం
- 15.5 ఓవర్లలోనే 210 లక్ష్యఛేదన

ఐపీఎల్‌లో అద్భుతం చోటు చేసుకుంది. పిల్లోడు చిచ్చర పిడుగల్లే చెలరేగాడు. 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101 పరుగులు) రికార్డులను తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలోనే రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ చేశాడు. ఫాస్టెస్ట్ సెంచరీ (30 బంతుల్లో) క్రిస్ గేల్ పేరిట ఉంది. అలాగే ఐపీఎల్‌లో వేగవంతమైన సెంచరీ చేసిన తొలి ఇండియన్‌గా, సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడి (14 ఏళ్ల 31 రోజులు)గా వైభవ్ నిలిచాడు. ఐపీఎల్-2025 సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే అత్యంత వేగవంతమైన (35 బంతులు) సెంచరీ కావటం విశేషం. మొత్తమ్మీద 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్‌లతో హోరెత్తించి 101 పరుగులు చేశాడు. దీంతో గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యం సులభంగా కరిగిపోయింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో 210 పరుగుల లక్ష్య ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలోనే ఏకంగా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వైభవ్, యశస్వి మెరుపులతో ఐదు ఓటముల తరువాత రాజస్థాన్ గెలుపు బాట పట్టింది. ఈ సీజన్‌లో రాజస్థాన్‌కు ఇది మూడో విజయం.

ఈ మ్యాచ్‌లో యంగ్ స్టార్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. బౌండరీలు, సిక్సర్లతో స్టేడియాన్ని దద్దరిల్లేలా చేసిన అతడు.. తన ప్రదర్శనతో చరిత్ర సృష్టించాడు. మొత్తంగా ఈ మ్యాచులో 38 బంతుల్లో 265.79 స్ట్రైక్ రేటుతో 7 ఫోర్లు 11 సిక్సుల సాయంతో 101 పరుగులు చేశాడు. సిరాజ్, రషీద్ ఖాన్, ఇషాంత్ లాంటి గుజరాత్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. 94 పరుగుల మీద ఉండగా రషీద్‌ఖాన్ బౌలింగ్‌లో సిక్స్ బాది సూర్యవంశీ సెంచరీ పూర్తిచేయటం విశేషం. అలానే 17 బంతుల్లోనే అర్ధ శతకం బాది ఈ సీజన్ లోనే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు వైభవ్ సూర్యవంశీ. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఇది రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ కావడం విశేషం. మొత్తంగా ఈ మ్యాచులో తన ప్రదర్శనతో స్టార్ బౌలర్లను వణికించేసిన వైభవ్.. ప్రసిద్ధ్ వేసిన 12వ ఓవర్‌లో ఐదో బంతికి వైభవ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే పరాగ్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ గుజరాత్ బ్యాటర్లు రెచ్చిపోయారు. శుభ్‌మన్ గిల్ (84)తో పాటు మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (39) తన ఫామ్‌ను కొనసాగించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 93 పరుగులు జోడించారు. సుదర్శన్ అవుట్ అయిన తర్వాత వచ్చిన జాస్ బట్లర్ (50) కూడా బౌండరీలతో ఆర్ఆర్ బౌలర్లను బెంబేలెత్తించాడు. సెంచరీకి చేరువవుతున్న సమయంలో భారీ షాట్‌కు ప్రయత్నించి గిల్ అవుటయ్యాడు. దీంతో జీటీ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది.

అనంతరం లక్ష్య ఛేధనలో రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (101: 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్‌లు) సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (70 నాటౌట్: 40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ చెరో వికెట్ దక్కించుకున్నారు.

### రాహుల్ ద్రవిడ్ నమ్మకాన్ని నిలబెట్టి..

వైభవ్ సూర్యవంశీ తన అద్భుత ప్రదర్శనతో రాజస్థాన్ హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ నమ్మకాన్ని నిలబెట్టాడనే చెప్పాలి. యువ ఆటగాళ్లను ప్రోత్సాహించడంలో ద్రవిడ్ ఎప్పుడూ ముందుంటాడు. అలానే రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ కూడా యంగ్ ప్లేయర్స్ కు అవకాశాలను కల్పిస్తూ వారిని తీర్చిదిద్దుతుంది. అలా తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వైభవ్.. ఇప్పుడు 35 బంతుల్లోనే ఫాస్టెస్ట్ సెంచరీ చేసి అందరి చేత ఔరా అనిపించాడు. అంతర్జాతీయ స్థాయి హేమాహేమీ బౌలర్లను ఉతికారేస్తూ.. ఐపీఎల్ చరిత్రలోనే రెండో ఫాస్టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు.

### అప్పుడు ఏడ్చుకుంటూ వెళ్లి.. ఇప్పుడూ సెంచరీతో..

కాగా, వైభవ్ ఐపీఎల్‌లో తన తొలి మ్యాచును లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడి.. 20 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 34 పరుగులు చేశాడు. అరంగేట్ర మ్యాచులో ఆడిన తొలి బంతికే సిక్స్ బాది అదరగొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో స్టంపవుట్ అయిన వైభవ్.. పెవిలియన్ చేరే సమయంలో ఏడ్చుకుంటూ వెళ్లడం అందరి మనసులను తాకిన విషయం తెలిసిందే. కానీ ఈరోజు మాత్రం తనలోని కసిని, సత్తాను మైదానంలో సెంచరీ బాది చూపించాడు.






# ఐపిఎల్ అభిమానులకు గుడ్ న్యూస్


## 2028 నుంచి 94 మ్యాచ్‌లు ?


కళ్లు చెదిరే షాట్లతో విరుచుకుపడే బ్యాటర్లు, బంతులతో మాయ చేసే బౌలర్లు.. ఔరా అనిపించే ఫీల్డర్లు.. ఇలా క్రికెట్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించే ధనాధన్ పండగ ఐపీఎల్. వేసవిలో అంతులేని వినోదాన్ని పంచుతూ.. రెండు నెలల పాటు సంబరాల్లో ముంచెత్తే ఈ ఐపీఎల్.. ఇకపై మరింత ఎక్కువ వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. ఈ దిశగా ఐపీఎల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ప్రస్తుతం 74 మ్యాచులతో రెండు నెలలు పాటు సాగే ఈ మెగా టోర్నీని విస్తరించేందుకు సన్నాహాలు ప్రారంభించారు ఐపీఎల్ నిర్వాహాకులు. మరో 20 మ్యాచులు పొడిగించి, మొత్తంగా 94 మ్యాచులు, మూడు నెలల పాటు నిర్వహించేలా ప్రణాళిక రెడీ చేస్తున్నారు. ఐపీఎల్ 2028 నుంచి దీన్ని అమలు చేయనున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించారు. బీసీసీఐ, ఐసీసీతో దీనిపై చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. "ఇది ఒక మంచి అవకాశంగా మారొచ్చు. ఐసీసీ, బీసీసీఐతో చర్చిస్తున్నాం. ఈ విషయంపై మరింత ఎక్కువగా చర్చించాలి." అని ఛైర్మన్ అరుణ్ అన్నారు.

వాస్తవానికి 2022లో రెండు కొత్త జట్లు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జాయిన్ అవ్వడంతో మ్యాచులు సంఖ్య 74కి చేరింది. ఆ తర్వాత మళ్లీ 2025లో 84 మ్యాచులు నిర్వహించాలని ప్రతిపాదనలు వచ్చాయి. కానీ అది జరగలేదు. ఎందుకంటే షెడ్యూలింగ్ సమస్యలు, డబుల్ హెడ్డర్ల (ఒకే రోజున రెండు మ్యాచ్‌లు) ఎక్కువైపోతాయని బ్రాడ్‌కాస్టర్ల నుంచి ఆందోళనలు వినిపించాయి. అందుకే ఈ మ్యాచుల సంఖ్య పొడిగింపు వాయిదా పడింది.

కాగా, వచ్చే రెండు సీజన్లలో మిడ్ మార్చ్ నుంచి మిడ్ మే వరకు ఐపీఎల్ షెడ్యూల్ తేదీలు ఇప్పటికే ఖరారైపోయాయి. అయితే ఐపీఎల్ మరిన్ని రోజులకు విస్తరిస్తే.. అంతర్జాతీయ క్యాలెండర్ పై ప్రభావం చూపుతుందని వాదనలు కూడా వినిపిస్తున్నాయి.






## రాజమౌళి డెస్టినేషన్.. మహాభారతమే!

రాజమౌళి అంతిమ లక్ష్యం.. మహాభారతం అని విజయేంద్రప్రసాద్ కన్ఫర్మ్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఇండియా ఏ విధంగా రిచ్ అన్న ప్రశ్న తనకెదురైనపుడు –కథల విషయంలో అని చెప్పారట. మహాభారతం, రామాయణం లాంటి ఇతిహాసాలు మన ఆస్తులని విజయేంద్ర ప్రసాద్ చెప్పుకొచ్చారు. అలాగే, 'బజరంగీ భాయిజాన్' సీక్వెల్, ఆమిర్ ఖాన్ డ్రీమ్ ప్రాజెక్టులపైనా విజయేంద్ర ప్రసాద్ వ్యాఖ్యానించారు. 'కొన్ని రోజుల క్రితం సల్మాన్‌ఖాన్‌ను కలిశా. 'బజరంగీ భాయిజాన్' కొనసాగింపునకు సంబంధించి పాయింట్ చెప్పాను. అది ఆయనకు నచ్చింది. ఏం జరుగుతుందో చూడాలి అన్నారు. 'మహాభారతం' ప్రాజెక్టు కోసం ఆమిర్ తనను ఓసారి కలిశారని, తర్వాత ఏమైందో తెలియదు' అన్నారు. రాజమౌళి అంతిమ లక్ష్యం మాత్రం 'మహాభారతం' అని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు విజయేంద్రప్రసాద్. రాజమౌళి –మహేష్‌బాబు కాంబోలో వస్తున్న సినిమా గురించీ విజయేంద్ర ప్రసాద్ గతంలో ఓ క్లూ ఇచ్చారు. 'నేను, రాజమౌళి దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే స్క్రిప్ట్ రాశాను' అంటూ. అంటే రాజమౌళి –మహేష్ సినిమా అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఉండనుందన్న మాట. ఆ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా, విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు.


## బ్లో అప్



రియా చక్రవర్తి

## చిరు -నయన్ - అనిల్?

ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ కాంబోల్లో మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి ఒకటి. 'సంక్రాంతికి వస్తున్నాం'తో టాలీవుడ్‌లో సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు అనిల్ రావిపూడి. ఇక ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేస్తుండటంతో మూవీపై ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు నెలకొన్నాయి. అయితే, సినిమాకు సంబంధించి తాజాగా ఇండస్ట్రీ వర్గాల్లో క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతోంది. సినిమాలో చిరు సరసన అందాల భామ నయనతార హీరోయిన్‌గా నటించబోతున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. గతంలో 'గాడ్‌ఫాదర్' చిత్రంలో చిరు చెల్లిగా నయనతార నటించిన సంగతి తెలిసిందే. మరి ఇప్పుడు చిరు సరసన ఆమె హీరోయిన్‌గా నటిస్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.



## మమ్ముట్టి.. నా ఆప్తమిత్రుడు



హీరో మోహన్‌లాల్ వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకుంటూ తెలుగు ప్రేక్షకుల్నీ మెప్పిస్తున్నారు. తాజాగా ఆయన కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'నలభై ఎనిమిదేళ్ల కెరీర్‌లో నేను సినిమాను ప్రేమించినంతగా దేన్నీ ప్రేమించలేదు. ఒక సినిమా సెట్స్‌మీద ఉండగానే నాలుగైదు చిత్రాలకు ఓకే చెబుతుంటా. నిజానికి నాకు విశ్రాంతి తీసుకోవడం, ఖాళీగా ఉండటమంటే అస్సలు నచ్చదు. అందుకే, ఎప్పుడూ సినిమాల్లో బిజీగా ఉంటాను' అంటూ మోహన్‌లాల్ చెప్పుకొచ్చారు. తన కోరిక గురించి మాట్లాడుతూ.. 'మమ్ముట్టి నా ప్రాణ స్నేహితుడు. తనతో కలిసి దాదాపు యాభై సినిమాల్లో నటించాను. ఇంకా మరిన్ని చిత్రాల్లో కలిసి పని చేయాలనేదే కోరిక. రోజుకి ఒక్కసారైనా తనతో మాట్లాడనిదే నాకేమీ తోచదు. మా మధ్య పోటీ ఉందని అందరూ అనుకుంటారు. కానీ, మామధ్య మంచి స్నేహముంది' అని మోహన్‌లాల్ చెప్పారు. తాను అయ్యప్ప భక్తుడినని, అప్పుడప్పుడు మాల వేసుకుని కాలినడకన శబరిమల వెళ్లి ఇరుముడి సమర్పించి వస్తుంటానని చెప్పుకొచ్చారు.

## లెనిన్.. షూట్‌కి రెడీ



అక్కినేని యంగ్ హీరో అఖిల్ కొత్త ప్రాజెక్టు లెనిన్‌ను మురళీ కిషోర్ అబ్బూరి డైరెక్షన్‌లో చేస్తున్నాడు. చిత్రానికి సంబంధించిన సాంగ్ షూట్‌కు సన్నాహాలు చేస్తున్నారట. దీనికోసం అన్నపూర్ణ స్టూడియోలో ప్రత్యేక సెట్ వేస్తారట. సాంగ్ షూట్ అనంతరం అఖిల్‌పై యాక్షన్ షెడ్యూల్‌ను షూట్ చేస్తారని టాక్. యాక్షన్ సీన్స్ కోసమూ ప్రత్యేకంగా సెట్స్ వేస్తున్నారట. సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్ పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండబోతుంది. సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్. చిత్ర యూనిట్ అనుకుంటున్న ప్లాన్ ప్రకారం దసరా బరిలో రిలీజ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని పలువురు కామెంట్ చేస్తున్నారు. సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

## సీక్రెట్‌గా మొదలెట్టేశారా?

అల్లు అర్జున్ ప్రస్తుతం బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు రెడీ అయిన సంగతి తెలిసిందే. ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా సినీ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ వార్త వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూజా కార్యక్రమం ఇటీవల ముంబైలా సింపుల్‌గా జరిగిందని తెలుస్తోంది. పూజా కార్యక్రమానికి బయట వారిని పిలువలేదని సమాచారం. సినిమాను అఫీషియల్‌గా అనౌన్స్ చేయడంతో ఇక షూటింగ్ కూడా సైలెంట్‌గా జరిపేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ముంబై మరియు ఫారిన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. సినిమాకు పలువురు అంతర్జాతీయ వీఎఫ్ఎక్స్ నిపుణులు పనిచేయనుండగా సన్ పిక్చర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## వీఎఫ్ఎక్స్ పనుల్లో కొరటాల?

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' బాక్సాఫీస్ దగ్గర ఓకే అనిపించుకున్నా.. రీసెంట్‌గా జపాన్‌లో భారీ ఆదరణే దక్కించుకుది. పైగా ప్రపంచ వ్యాప్తంగా సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. అయితే, తాజాగా 'దేవర పార్ట్–2'స్క్రిప్ట్‌పై లేటెస్ట్ అప్‌డేట్ వినిపిస్తోంది. కొరటాల శివ స్క్రిప్ట్ పూర్తి చేశారని, విఎఫ్ఎక్స్ పనులు మొదలు పెట్టనున్నట్ట తెలుస్తోంది. విఎఫ్ఎక్స్ పనులను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో వర్క్ చేస్తారట. పాన్ ఇండియా వైడ్‌గా కొన్ని కొత్త ఎలిమెంట్స్‌ను యాడ్ చేస్తారని తెలుస్తోంది. కాగా ఈ ఏడాది నవంబర్‌నుంచి సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని వినిపిస్తోంది. ఇక ఈమూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు.

## ఇది రొమాంటిక్ రెట్రో

సూర్య హీరోగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రెట్రో'. మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. సూర్య సరసన పూజా హెగ్డే నటించిన సినిమాలో రొమాన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు దర్శకుడు చెబుతున్నాడు. ప్రమోషన్స్‌లో బిజీగావున్న దర్శకుడు కార్తిక్ మాట్లాడుతూ.. ఇందులో వింటేజ్ సూర్యను చూస్తారన్నారు. "నా గత చిత్రాలు 'పిజ్జా', 'జిగర్తాండ'లతో పోలిస్తే 'రెట్రో' పూర్తి భిన్నం. నేను క్రైమ్, థ్రిల్లర్, డార్క్ కామెడీ చిత్రాలు చేయాలని ప్రేక్షకులు ఆశిస్తారు. కానీ 'రెట్రో' స్వచ్ఛ మైన ప్రేమకథ. ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఇందులో రొమాన్స్‌కు ప్రాధాన్యమిచ్చాం. హీరో, హీరోయిన్ల మధ్య అనుబంధాన్ని గొప్పగా చూపించాం. గ్యాంగ్‌స్టర్ అయిన హీరో ప్రేమ కోసం తన హింసాత్మక ధోరణిని ఎలా విడిచిపెడతాడు, హీరోయిన్‌ను కలిశాక అతడి జీవితంలో ఎదురైన సంఘటనలతో హృదయాన్ని హత్తుకునేలా తెరకెక్కించాం. రొమాంటిక్ సీన్స్ కథకు మరింత అందాన్నిచ్చాయి. హీరో, హీరో యిన్ల మధ్య కెమిస్ట్రీ, వారి మౌనం, ఒకరినొకరు చూసుకునే విధానం, ఇలాంటి చిన్న చిన్న విషయాలు గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. రెట్రో.. కలకాలం నిలిచిపోయే ప్రేమకథ" అని దర్శకుడు వివరించారు.

